17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
ఆదివారం | 24 డిసెంబరు 2023 | పేజీలు 13

అనంతపురం జిల్లా కల్లూరు సమీపంలో జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. గార్లదిన్నె నుంచి గుత్తి మండలం మాముడూరుకు బియ్యం బస్తాలతో వెళ్తున్న ట్రాక్టర్ ను వెనుక వైపు నుంచి వోల్వో బస్సు వెనుకవైపు నుంచి వేగంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మాముడూరుకు చెందిన నలుగురు అక్కడికక్కడే మృతి చెందిన హృదయ విదారకమైన సంఘటన చోటుచేసుకుంది.

# కల్లూరు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్,**

స్థానికులు పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గుత్తి మండలం మాముడూరు గ్రామానికి చెందిన కుమ్మర శ్రీరాములు, కుమ్మర శ్రీనివాసులు, కుమ్మర నాగార్జున, కుమ్మర చిన్న తిమ్మప్ప లు గార్లదిన్నె లోని ఓ ప్రైవేట్ రైస్ మిల్లులో బియ్యాన్ని ఆడించుకొని తిరిగి తమ గ్రామానికి శనివారం తెల్లవారుజామున బయలుదేరారు. ట్రాక్టర్ లో బియ్యం బస్తాలతో పాటు వారు పైన కూర్చుని ఉండగా వెనుక వైపు నుంచి వచ్చిన వోల్వో బస్సు తెల్లవారుజామున సమయం కావడంతో ట్రాక్టర్లు గమనించకుండా వేగంగా వచ్చి ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.




- ట్రాక్టర్ ను ఢీకొన్న వోల్వో బస్సు
- నలుగురు మృతి
- ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే వై వెంకటరామిరెడ్డి
- మృతులు గుత్తి మండలం మాముడూరుకు చెందిన వారు

మిగతా 3లో



## వైభవంగా శ్రీవారి ముక్కోటి ఏకాదశి

- ఉత్తర రాజగోపురం కింద భక్తులకు స్వామివారి దర్శనం
- పల్లకి మోసి స్వామి వారిని దర్శించుకొన్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి దంపతులు
- శ్రీవారిని దర్శించుకొన్న టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ దంపతులు
- ఉత్తర గోపుర దర్శనానికి తరలివచ్చిన భక్తులు

**కదిరి, మేజర్‌న్యూస్ :**

కదిరి పట్టణంలోని శ్రీమత్ ఖాద్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయంలో ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి వేడుకలు అత్యంత వైభవంగా ఆలయ కమిటి ఆధ్వర్యంలో నిర్వహించారు.. ముక్కోటి ఏకాదశి సందర్బంగా శనివారం 3.30 గంటలకు ఆలయ ఉత్తర రాజగోపురం కింద శ్రీమత్ ఖాద్రీ లక్ష్మినరసింహస్వామి సమేత శ్రీదేవి, భూదేవిలతో భక్తులకు స్వామి వారి దర్శనమిచ్చారు. ఆలయ కమిటి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు గావించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే డాక్టర్ పి.వి.సిద్దారెడ్డి స్వామి వారి పల్లకిని మోశారు. అనంతరం ఉత్తర రాజగోపురం కింద కొలువైన స్వామి వారిని ఎమ్మెల్యే డాక్టర్ పి.వి. సిద్దారెడ్డి,డాక్టర్ ఉషారాణి దంపతులు దర్శించుకొన్నారు.అనంతరం స్వామి వారి దర్శనానికి అనుమతించారు. భక్తుల రాకను దృష్టిలో ఉంచుకొని ఆలయ కమిటి చైర్మన్ గోపాలక్రిష్ణ, ఆలయ ఈఓ శ్రీనివాసరెడ్డిలు, అధికారులు తూర్పు రాజగోపురం ముందు భాగంలో భారీకేడ్లను ఏర్పాటు చేసి, భక్తుల దర్శనం కల్పించారు.

మిగతా 04



## బస్సు యాత్ర.. జైత్రయాత్రగా సాగాలి

- ఈనెల 29న అనంతలో సామాజిక సాధికార యాత్ర
- అంబేడ్కర్ విగ్రహం నుంచి పాతూరు వరకు ర్యాలీ
- గాంధీ విగ్రహం వద్ద 3.30 గంటలకు బహిరంగ సభ
- నియోజకవర్గ వ్యాప్తంగా శ్రేణులు, ప్రజలు తరలిరండి
- సీఎం జగన్ నాయకత్వంలోనే సామాజిక విప్లవం
- ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :**

అనంతపురంలో ఈనెల 29వ తేదీన నిర్వహించే వైసీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర.. రానున్న ఎన్నికలకు జైత్రయాత్ర కావాలని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధి మాత్రమే కాదు.. సామాజిక సాధికారత కూడా సాధించామని చెప్పారు. నగరంలోని ఆపిల్ గార్డెన్స్‌లో 'సామాజిక సాధికార బస్సు యాత్ర'పై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ 76 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక న్యాయం చేస్తున్నారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాజకీయంగా, సామాజికంగా అండగా నిలుస్తున్నారని తెలిపారు.

04

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** నగరంలోని బళ్లారి బైపాస్ లో విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం ఉదయం చోటుచేసుకుంది. బళ్లారి బైపాస్ లోని చికెన్ షాప్ లో పనిచేస్తున్న నగరంలోని గుత్తి రోడ్డులో ఉన్న నాగిరెడ్డి కాలనీకి చెందిన రఫీ అనే వ్యక్తి విద్యుత్ షాక్ కు గురై మృతి చెందాడు. శనివారం ఉదయం కోళ్ల మిషన్లో కోళ్లను వేస్తుండగా ఒక్కసారిగా విద్యుత్ ప్రసరించడంతో విద్యుత్ షాక్ కు గురయ్యాడు. దీంతో కుప్పకూలి కిందకి పడిపోవడంతో గమనించిన స్థానికులు అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఇరుముడితో పాదయాత్ర చేస్తున్న స్వాములకు అల్పాహారం ఏర్పాటు



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండల పరిధిలోనే కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం ఇరుముడి సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి పాదయాత్ర వచ్చిన స్వాములకు, భక్తాదులకు సత్యనారాయణ పేటలలో మస్తాన్ ఆధ్వర్యంలో అల్పాహారం, వాటర్ ప్యాకెట్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మస్తాన్, మస్తానప్ప, ఓబ్లేస్, వెంకటేష్, శివలు పాల్గొన్నారు.

## ఎస్ఐకు ఎంపికైన కె.మధుసూదన్‌కు సన్మానం



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ మండలం కందూరు గ్రామానికి చెందిన కె.మధుసూదన్ ఇటివల విడులైన ఎస్ఐ ఫలితాల్లో అర్హత సాధించాడు.సమాచారం తెలుసుకున్న సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సీ.మల్లికార్జున, నియోజకవర్గ సహాయ కార్యదర్శి నాగరాజులు మధుసూదన్ స్వగృహానికి వెళ్లి శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానించి అభినందించారు. వ్యవసాయ కుటుంబంలో జన్మించి కష్టపడి చదివి ఎస్ఐ పోస్టుకు ఎంపిక కావడం గ్రామానికే గర్వకారణమన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అదిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శ్రీరాములు పెద్దన్న రామచంద్ర పుజారప్ప బ్రహ్మయ్య రామాంజనేయులు కొండయ్య పూజారప్ప ఓబులేసు జంగాలపల్లి హుస్సేన్ పీరా తదితరులు తమ అభినందనలు తెలియజేశారు.

## క్లాట్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థిని ప్రతిభ



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరానికి చెందిన కాపు వినూత్న ఇటీవలే విడుదలైన క్లాట్ (కామన్ లా అడ్మిషన్ టెస్ట్ )ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి మహిళా విభాగంలో, జనరల్ క్యాటగిరిలో మొదటి ర్యాంక్ ను దక్కించుకుంది. విద్యార్థిని ప్రస్తుతం హైదరాబాదు లోని శ్రీ చైతన్య ఐఏఎస్ అకాడమి కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతుంది, గతంలో అనంతపురం నగరంలో ని శ్రీ చైతన్య పాఠశాల- ఐపీల్ బ్రాంచ్ లో పదవ తరగతి వరకు చదివింది. జోనల్ ఏజీఎం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థిని వినూత్నను శనివారం అభినందించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాల్య దశ నుంచే కృషి, పట్టుదల, సాధించాలనే తపన పుణికిపుచ్చుకోవాలని కోరారు. విద్యార్థులు కాలానుగుణంగా సాంకేతికతో కూడిన విద్యతో పాటు విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ కె.దాదా ఖలందర్, విశ్వనాథ్, సమీనా ఖాన్, ఇంచార్జులు యం.యస్.యన్, జయచంద్ర, అకాడమిక్ కోఆర్డినేటర్లు రాధాకృష్ణ నాయుడు, తిరుమలేశ్వర్ రెడ్డి, నాగభూషణం, శ్రీనివాసులు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హెచ్ సిద్ధాపురంలో అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమం..

డి హీరేహాల్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని హెచ్ సిద్ధాపురం గ్రామంలో అయ్యప్ప స్వామి వారి ఇరుముడి కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో డి హిరేహాల్ మండలం వైసీపీ కన్వీనర్ వన్నూరు స్వామి, రాఘువేంద్ర, లింగప్ప వెంకటేష్ గురు స్వామి రవి స్వామి, మంజు స్వామి, వన్నూరు స్వామి, ఉమేష్ మారేష్ పాల్గొన్నారు.



## మార్కెట్ యార్డులోని ఇసుక స్టాక్‌ను పరిశీలించిన సిపిఐ పట్టణ పార్టీ బృందం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని మార్కెట్ యార్డు నందు ఇసుక స్టాక్‌ను శనివారం సిపిఐ పట్టణ పార్టీ బృందం పరిశీలించింది. ఈ కార్యక్రమానికి సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ అధ్యక్షతన ముఖ్య అతిథులుగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, సహాయ కార్యదర్శి మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు నెలల నుండి మార్కెట్ యాడ్ నుండి ఇసుక సరఫరా చేయకుండా సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించడం జరిగింది. పట్టణంలో ఉండు పేల్లలబట్టి హమాలీలు, ట్రాక్టర్లు డ్రైవర్లు, వేండర్స్, పెయింటర్స్, వైరింగ్ మొదలగు విభాగాల్లో 20వేల కుటుంబాలు ఆధారపడి గుంతకల్లులో జీవిస్తున్నారు. వారి పరిస్థితిని నియోజకవర్గ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి అటు సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం వల్ల మూడు నెలలుగా ఆర్థిక ఇబ్బందులు భవన నిర్మాణ కార్మికులు పస్తూలు వున్నారు. అది గుర్తించి పట్టణ సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఇసుక స్టాక్ పాయింట్ దగ్గర నిరసన కార్యక్రమం చేపడుతూ కాంట్రాక్టుల పేరుతో కాలయాపన చేస్తూ కార్మికులను ఇబ్బంది పెట్టడం జరిగింది. నూతన కాంట్రాక్టర్ కడప నివాసి అనిల్ కుమార్ రెడ్డి టెండర్ తీసుకోవడం జరిగింది. కానీ వారికి ఎటువంటి అవగాహన లేకుండా కార్మికులను, పట్టణ సుందరాంగాన్ని అరికట్టిన పాపం మూటగట్టుకున్నారు. అటువంటి కాంట్రాక్టర్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలో జగనన్న ఇల్లుకే కాకుండా ఇతర ఇంటి నిర్మాణాలు, భవనాలు, రోడ్లు మొదలగు నిర్మాణానికి ఇసుకను వెంటనే సరఫరా చేయాలి అని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి పిసి కుల్లాయప్ప, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్, ఏఐటీయూసీ నాయకులు మల్లయ్య, ఓబులేసు, నూర్ ఉమ్మర్, ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి నందు ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు వినోద్, వేణు, రాజేష్, సిపిఐ ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న అంగన్వాడీలంటే ఎందుకు ద్వేషం అన్నా?



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** రాయలసీమ ముద్దుబిడ్డ ఓ జగనన్న అంగన్వాడీలు అంటే ఎందుకు ద్వేషం అన్నా అంటూ అంగన్వాడి కార్యకర్తలు వినూత్న పద్ధతిలో సమ్మె నిర్వహించారు. గుంతకల్లు పట్టణంలో గత కొన్ని రోజులుగా అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు సమ్మె నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే శనివారం గుంతకల్లులోనే మున్సిపల్ కార్యాలయం వద్ద భజనలు చేస్తూ పాటలు పాడుతూ వినూత్న పద్ధతిలో సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము సంక్షేమ పథకాలను అడగట్లేదు నాణ్యమైన నిత్యవసర సరుకులు అడగట్లేదు పనికి తగ్గ వేతనం ఇవ్వాలని అడుగుతున్నామని పేర్కొన్నారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగ శాఖ గుర్తించి సంక్షేమ పథకాలను అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటివిటీ అమలు చేయాలని కోరుతున్నామని పేర్కొన్నారు. కొన్ని రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న ప్రభుత్వం నుంచి ఎటువంటి చలనం లేదని ప్రభుత్వం దిగి వచ్చి తమ కోరికలు నెరవేర్చే వరకు సమ్మె ఆగదని వారు సందర్భంగా మండిపడ్డారు.



## పెండ్యాల హరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేలాది భక్తాదులకు అన్నదానం

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పుస్కరించుకుని నగరంలోని పాతవూరు చెన్నకేశవ స్వామి దేవాలయంలో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో పెండ్యాల హరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత భక్తుల సౌకర్యార్థం అన్నదానం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ నగరంలోని చెన్నకేశవ స్వామి దేవాలయం ఎంతో పురాతనమైన చారిత్రాత్మక ప్రదేశమని ముక్కోటి ఏకాదశి రోజున స్వామివారి దర్శనానికి వేలసంఖ్యలో భక్తులు వస్తారని వారి సౌకర్యార్థమై గడిచిన మూడు సంవత్సరాల నుంచి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని స్వామి వారి దివ్య ఆశీస్సులు ప్రజలపై ఎల్లపుడూ ఉండాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పెండ్యాల చక్రపాణి, పెండ్యాల మహేష్ ,కార్తిక్ ,విశ్వ కళ్యాణి,సుమలత శైలజ తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదల, కఠోర శ్రమలు విజయాలకు పునాదులు

**– జిల్లా పోలీసుశాఖ ఇచ్చిన కోచింగ్ ద్వారా ఎస్సైలుగా అర్హత సాధించిన ముగ్గుర్ని సన్మానించిన పోలీసు అధికారులు**



**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** పట్టుదల, కఠోర శ్రమలు విజయాలకు పునాదులవుతాయని అదనపు ఎస్పీ ఆర్ విజయ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పోలీసు రిక్రూట్మెంట్ బోర్డు విడుదల చేసిన ఎస్సైల ఫలితాలలో జిల్లా పోలీసుశాఖ ఇచ్చిన కోచింగ్ బ్యాచ్ లో కళ్యాణదుర్గంకు చెందిన గౌతం, అనంతపురం నగరానికి చెందిన విద్యశ్రీ, శ్రీసత్యసాయి జిల్లా సోమందేపల్లికి చెందిన ప్రైసీలు అర్హత సాధించారు. జిల్లా పోలీస్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ స్టడీ సెంటర్ కమ్ డిజిటల్ లైబ్రరీ ద్వారా 120 మంది యువతకు ఎస్సై ఉద్యోగ శిక్షణనిచ్చారు. వీరిలో ప్రిలిమ్స్ కు 101 మంది క్వాలిఫై అయ్యారు. దేహదారుధ్య పరీక్షలు, ఈవెంట్స్ లో 65 మంది అర్హత సాధించి మెయిన్స్ పరీక్షలు రాశారు. వీరిలో ముగ్గురు ఎస్సైలుగా ఉద్యోగాలు సాధించారు. ఈ ముగ్గురికి జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ ఆర్ విజయభాస్కర్ రెడ్డి, ఎస్బీ సి.ఐ జాకీర్ హుశ్సేన్ లు సత్కరించారు.

# అనంత కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగుల వినూత్న నిరసన



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఇచ్చిన హామీలను అమలు చేయాలకుండా, వేతనాలు సకాలంలో ఇవ్వకపోతే తాము గడ్డి తిని బతకాలా అని సమగ్ర శిక్ష ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టి సమ్మె జెఏసీ జిల్లా చైర్మన్ విజయ్ ఆధ్వర్యంలో శనివారం అనంతపురము కలెక్టరేట్ వద్ద నాలుగవ రోజు కొనసాగింది. ఈ సందర్బంగా ప్రధాన ద్వారం ఎదుట ఉద్యోగులు గడ్డి తింటూ వినూత్న నిరసన తెలియజేశారు. సమ్మెకు సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి రాంభూపాల్, ఏపీటీఎఫ్ 1938 రాష్ట పూర్వ ప్రధాన కార్యదర్శి కార్యదర్శులు కె కుల శేఖర్ రెడ్డి ,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, ఎస్టియు జిల్లా కార్యదర్శి రమణారెడ్డి,యు టి ఎఫ్ జిల్లా నాయకులు రమణయ్య, నాగేంద్ర ,ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు పెద్దన్న, ఏపీఎంప్లాయిస్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు విజయభాస్కర్, అఖిలభారత గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధ్యక్షుడు అశోక్ నాయక్ , సమగ్ర శిక్ష ఏ ఈ శంకరయ్య డి యీ జయరాం,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగభూషణం మద్దతు తెలియచేశారు ఈ కార్యక్రమములో సిఆర్పి నాయకులు రాము, రామాంజనేయులు, డేటా ఎంట్రీ ఆపరేటర్స్ శంకర్ రెడ్డి ,విష్ణు ,మండల్ లెవెల్ అకౌంటెంట్ నజియ ,రామమోహన్, మెసెంజర్ కోదండ రామ్ ,లింగరాజు, ఎంఐఎస్ కోఆర్డినేట్‌లు , సునీత పిటిఐలు రాజేష్,విజయ కుమార్ డిపివో సిబ్బంది మనోహర్ ఐఈఅర్‌టి లు మాధవ నాగ జ్యోతి కల్యాణి,తదితరులు పాల్గొన్నారు.

# భరోసా కల్పించలేని నాయకులెందుకు?

**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి సమీపాన శనివారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదంలో గుత్తి మండలం మాముదూరు గ్రామానికి చెందిన వారు మృతి చెందితే కొంతమంది నాయకులు భరోసా కల్పించడానికి ఒకరి తర్వాత ఒకరి కి వస్తున్నారు. కానీ కొంతమంది ఇష్టానుసారంగా వీరు మా పార్టీ కార్యకర్తలని చెప్పుకోవడానికి పనిచేస్తాది కానీ కనీసం మృతి చెందితే దహన సంస్కారాలను కూడా ఇవ్వలేని నాయకులు ఉన్నంతవరకు కార్యకర్తలను పట్టించుకునే నాధుడే లేడా అని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే ఎన్నికల సమయంలో కొంతమంది నాయకులు మీ కుటుంబాలకు అన్ని రకాల అండగా ఉంటామని చెప్పిన వారే కనీసం ప్రాణాలు పోతే ఏమాత్రం పట్టించుకోకుండా వచ్చామా వెళ్ళామా అనే విధంగా చూస్తున్నారు. ఇప్పటికైనా కార్యకర్తలారా మేలుకోండి మనకోసం పనిచేసే నాయకుల దగ్గర ఉండండి లేకపోతే మనం మన కుటుంబాలు వీధిన పడతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా మన కోసం పని చేసే వారిని కార్యకర్తలు కోరుతున్నారు.

# ప్రభుత్వ అంధుల శరణాలయాలకు వాటర్ ప్లాంట్ల వితరణ

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని శాంతినగర్, మొదటి రోడ్ లో ఏర్పాటుచేసిన ప్రభుత్వ అంధుల బాల, బాలికల హాస్టల్స్‌కి (శరణాలయాలకి) విదేశీ దాతలచే త్రాగునీటి శుద్ధ జల యంత్రాలను ఏర్పాటు చేసినట్లు విభిన్న ప్రతిభావంతుల, హిజ్రా వయవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఎన్.అబ్దుల్ రసూల్, వసతి గృహాల సంక్షేమ అధికారి జి.శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం వాటర్ ప్లాంట్ల ప్రారంభోత్సవం అనంతరం అంధుల బాలుర వసతి గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎంతోకాలంగా అంధుల వసతి గృహాలకు త్రాగునీరు లేక అంధ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడేవారని తెలిపారు. పెనుగొండ పిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగపు సహకారంతో శ్రీలంక దేశానికి చెందిన నిర్మలన్ దంపతులు ముందుకు వచ్చి అంధుల బాల బాలికల వసతి గృహాలకు దాదాపు 60 వేల రూపాయల విలువచేసే రెండు శుద్ధ నీటి యంత్రాలని వితరణగాంచినట్లు తెలిపారు. రెండు వసతి గృహాలకు శుద్ధ జల నీటి యంత్రాలు రావడానికి ఎంతగానో కృషిచేసిన నేషనల్ ఫెడరేషన్ ఫర్ బ్లైండ్స్ రాష్ట్ర అధ్యక్షులు నాగార్జున, పెనుకొండ పిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎస్.రంగనాయకులు, పట్టణంలోని ఎల్ఐసి హౌసింగ్ సిబ్బంది గణేష్ ల సేవలను అభినందిస్తున్నట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో అంధుల బాల బాలికల సిబ్బంది, అంధ విద్యార్థులు పాల్గొన్నారు.



# కల్లూరు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. అత్యంత వేగంతో వోల్వో బస్సు ట్రాక్టర్ తో బియ్యం బస్తాలు రోడ్డు దాటి అవతల వైపుకి పడ్డాయి. అతివేగంతో వచ్చి ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వేగాన్ని అదుపు చేయలేక బస్సు ట్రాక్టర్ వెనుక వైపున ఇరుక్కునిపోవడంతో స్థానికులు జెసిబి సహాయంతో బస్సును లాగి బయటకు తీశారు. మృతదేహాలు చిందర వందరగా అత్యంత హృదయ విదారకంగా పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు వాటిని రోడ్డు పక్కకు చేర్చి పోలీసులు వచ్చేంతవరకు వారు కాపలాగా ఉన్నారు. అనంతరం అంబులెన్స సహాయంతో పామిడి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి

తనవంతుగా ఒక్కొక్కరికి 50 వేల రూపాయలు ప్రకారం 2 లక్షల రూపాయలు మృతుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించిన గుంతకల్ ఎమ్మెల్యే వై వెంకట రామిరెడ్డి. ప్రభుత్వం నుండి ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించారు.

గుత్తి మండలం మాముదూరు గ్రామానికి చెందిన కుమ్మర శ్రీరాములు, కుమ్మర శ్రీనివాసులు, కుమ్మర నాగార్జున ,కుమ్మర



చిన్న తిమ్మప్ప, శనివారం తెల్లవారుజామున పామిడి బ్రిడ్జి సమీపంలో ట్రాక్టర్ ఓల్వో బస్ యాక్సిడెంట్ లో మృతి చెందిన విషయం తెలుసుకున్న గుంతకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి స్థానికులు ద్వారా సమాచారం తెలుసుకున్న వెంటనే పామిడి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృతదేహాలను చూసి వారి కుటుంబ సభ్యులను ఓదారుస్తూ అధైర్య పడకండి మీకు అండగా నేనుంటా అని భరో కల్పిస్తూ వారిని ఓదార్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తన వంతు ఒక్కొక్కరికి 50 వేల రూపాయలు అందించడంతోపాటు ప్రభుత్వం నుండి 2 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా తో పాటు మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తో మాట్లాడి మరింత సహాయం అందే విధంగా తనువంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, తుగ్గిలి నాగేంద్ర, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెన్నకేశవరెడ్డి ,గుత్తి మండల కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి, జడ్పిటిసి ప్రవీణ్ కుమార్ యాదవ్, పామిడి పట్టణ కన్వీనర్ జోజోడు కుమార్, అన్ని గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

# వ్యవసాయ రంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలం

## – రామచంద్రయ్య ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు

**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వ్యవసాయ రంగాన్ని ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్య విమర్శించారు. శనివారం పట్టణంలోని సాయి ఆరామంలో కాటమయ్య అధ్యక్షతన జిల్లా రెండవ రైతు మహాసభ జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రధానంగా 60 శాతం మంది వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారన్నారు. వ్యవసాయ రంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. గత పదిహేళ్లుగా దేశంలో 3.5 లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ఇందులో కవులు రైతులే ఎక్కువగా ఉన్నారన్నారు. ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం స్వామినాథని కమిటీ వేసిందన్నారు. రైతు అప్పులన్నీ రద్దుచేసి గిట్టుబాటు ధరలు కల్పించాలని కమిషన్ సిఫారసు చేసిందని కానీ ప్రభుత్వం వాటిని అమలు చేయలేదన్నారు. కార్పొరేటర్లకు లక్షల కోట్లు మాఫీ చేస్తున్నదని కానీ రైతులకు మాత్రం



అప్పులు రద్దు చేయడం లేదని విమర్శించారు. భవిష్యత్తులో రైతులు పోరాటానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మహదేవ్, కార్యదర్శి జెవి రమణ, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, చలపతి, శ్రీనివాసులు, కుళ్లాయప్ప, రైతులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ అవినీతి అక్రమాలపై ఎంక్వయిరీ చేయించండి

## – ఆర్డిఓకు వినతి పత్రం అందజేసిన జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షుడు పెద్దన్న

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలో తహశీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఓబులేసు చేసిన అవినీతి అక్రమాలపై ఎంక్వయిరీ చేయించండని జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు పెద్దన్న కళ్యాణ దుర్గం ఆర్డీవో రాణి సుస్మిత కుశనివారం వినతిపత్రం అందజేయడం జరిగింది. అనంతరం ఎంపీపీ పెద్దన్న విలేకరులతోమాట్లాడుతూ తహసిల్దార్ ల్యాండ్ రికార్డ్స్ మెయింటెనెన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టం లో ల్యాండ్ రికార్డ్ నిర్వహించాలంటే రైతులు డబ్బులు ముట్ట చెప్తే గాని ఫైలు ముందుకు కదలని సామాన్య రైతులను, ప్రజలను లక్షలాది రూపాయలు డిమాండ్ చేస్తూ మండల రైతులను, ప్రజలను తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారని, రాయదుర్గం మండలంలో ఇన్చార్జిగా పనిచేస్తూ బెలుగుప్పలో ప్రైవేట్ టీం ఏర్పాటు చేసుకొని డబ్బులు ఇచ్చిన వారికే రాత్రికి రాత్రే స్వయాన తహసిల్దార్ గారే పనులు చేస్తున్నాడని తహసిల్దార్ ఈ మండలంలో చేరినప్పుడు నుంచి ఇదే విధంగా వ్యవహరిస్తున్నారని, బెలుగుప్పలో విధులోకి చేరినప్పుడు నుంచి జరిగి న రిజిస్టర్డ్ డాక్యుమెంట్స్, పోతి డాక్యుమెంట్స్ అన్ రిజిస్టర్డ్ డాక్యు మెంట్స్ డి. పట్టాఅసైన్డ్ ల్యాండ్స్ మార్పులు చేర్పులు విలేజ్ హౌస్ సైట్ పట్టాలుఇచ్చిన వాటిపై మండల ప్రజలకు బహిర్గతం చేయవలె నని చేసిన అవినీతి అక్రమాలపై తహసిల్దార్ వారిపై తగు విచారణకు ఆదేశించి శాఖపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ కు ఫిర్యా దు చేయడం జరిగిందని తెలిపారు. 26వ తేదీన జిల్లాలో జరిగే జిల్లా



పరిషత్ సర్వసభ్య సమావేశంలో తహశీల్దార్ చేసిన అక్రమాలపై పక్కా ఆధారాలతో జిల్లా అధికారుల దృష్టి తీసుకు పోయి తహసిల్దారుపై చర్యలు తీసుకొనేంతవరకు పోరాడుతానని ఎంపీపీ పెద్దన్న తెలిపారు.

# ముక్కోటి శోభ.. కిటకిటలాడిన దేవాలయాలు

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** ముక్కోటి ఏకాదశి పర్వదినం శనివారం మండల పరిధిలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. మండల పరిధిలోని ప్రముఖ పుణ్య క్షేత్రం పాలపాటి దీన్ని శ్రీ ఆంజనే యస్వామి ఆల యంలో ఉదయం నుండి ఆలయ శుద్ధి, మూల విరాట్ కు ప్రత్యేక అలంకరణ, అర్చనలు, అభిషేకాలు, ఆకు పూజలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దూప దీప నైవేద్యాలు సమ ర్పించారు. వివిధ ప్రాంతాల నుండి భక్తాదులు విచ్చేసి స్వామి వారినీ దర్శించుకొన్నారు .



# ఘనంగా వైకుంఠ ఏకాదశి...

## భక్తులతో కిటికటిలాడిన ఆలయం

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని స్థానిక లక్ష్మి శివ చెన్నకేశవ స్వామి ఆలయంలో శనివారం వైకుంఠ ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి భక్తులు భారీ ఎత్తున ఆలయానికి చేరుకుని ఆలయం వద్ద దీపాలు వెలిగించి భక్తి చాటుకున్నారు. ఆలయంలో స్వామివారికి అభిషేక అర్చనలు నిర్వహించి లక్ష్మి శివ చెన్నకేశవ స్వామి ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారిని దర్శించుకోవడానికి ఉదయం నుంచి భారీ ఎత్తున భక్తులు క్యూ లైన్ లో నిలబడ్డారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. శనివారం వైకుంఠ ఏకాదశి కావడంతో యాడికిలో రైతులతో పాటు భక్తులు భజన కార్యక్రమాలు నిర్వహించారు.

### శ్రీవెంకటరమణ స్వామి ఆలయంలో

# ముక్కోటి ఏకాదశి వేడుకలు

## దర్శనానికి భారీగా ఏర్పాట్లు



**రాయదుర్గం టౌన్ న్యూస్ :** అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గంలలో శ్రీ వెంకటరమణ స్వామి ఆలయంలో శనివారం ఉత్తర రాజగోపురం వైకుంఠ ద్వారం గుండా భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం దేవాలయ శాఖ కార్య నిర్వహణ అధికారి, ఆలయ కమిటీ సభ్యులు ప్రధాన రాజగోపురం తో పాటు ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. దేవాలయంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు. పురాతన అతి పురాతన వెంకటరమణ స్వామి దేవాలయానికి పోటేత్తిన భక్తులు తెల్లవారుజామున నాలుగు గంటలకే దేవాలయ ప్రాంగనానికి చేరుకున్న భక్తులు. స్వామివారిని దర్శించి ముక్కులు తీర్చుకుంటున్న భక్తులు ముక్కోటి ఏకాదశి సందర్భంగా రాయదుర్గం నలుమూల ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ప్రసాదాల సేకరించారు. ఆలయ కమిటీ చైర్మన్ పాలక్షిరెడ్డి, దేవాదాయ శాఖ కార్య నిర్వహణ అధికారి శ్రీనివాసరెడ్డి, భక్తులకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి స్వామివారి దర్శనానికి సహకరించారు.

# విద్యుత్ చార్జీలను పెంచి పేదలపై భారం - బీజేపీ

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఇష్టానుసారంగా విద్యుత్ చార్జీలను పెంచి పేద ప్రజలపై భారం మోపిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసులు విమర్శించారు. శనివారం శింగనమల మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద విద్యుత్ చార్జీల పెంపుపై ధర్నా నిర్వహించారు. ధర్నాలో సందిరెడ్డి శ్రీనాసులు మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీలకు 200 యూనిట్ల వరకు ఉచితమని చెప్పి, వారికి కూడా బిల్లులను పంపించిందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి, విద్యుత్ బిల్లులు ఏడుసార్లు పెంచి ప్రజలపై మోయలేని భారాన్ని మోపిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ ఈశ్వరమ్మకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ కార్యదర్శి సింగంశెట్టి విశ్వనాథ్, శింగనమల నియోజకవర్గం కన్వీనర్ రవిరాజ్, కో కన్వీనర్ శ్రీనివాసల రెడ్డి, మండల అధ్యక్షుడు బొమ్మన ఓబిరెడ్డి .జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు ముచ్చుకోట శివ, జిల్లా కార్యదర్శి గంగాధర్, శింగనమల నియోజకవర్గ మండల అధ్యక్షులు రామంజి యాదవ్, గోవిందు, హరీష్, డెసిగ్నేషన్ మేనేజ్మెంట్ అధ్యక్షుడు ఎం వెంకటయ్య ఉపాధ్యక్షులు ఎంవి సుబ్బయ్య, రామి రెడ్డి నరసింహారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బస్సు యాత్ర.. జైత్రయాత్రలా సాగాలి

మొదటి పేజీ తరువాయి

ఈనెల 29వ తేదీన అనంతపురంలో బస్సు యాత్ర కొనసాగుతుందని, పార్టీ శ్రేణులంతా సమిష్టిగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ముందుగా 29వ తేదీన సాయంత్రం 3.00 గంటలకు జెడ్పీ కార్యాలయం సమీపంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నుంచి పాతూరు వరకు ర్యాలీ కొనసాగుతుందన్నారు. సాయంత్రం 3.30 గంటలకు గాంధీ విగ్రహం వద్ద బహిరంగ సభ ఉంటుందని చెప్పారు. సీఎం జగన్మోహన్రెడ్డి నాయకత్వంలో 4 ఏళ్ల 7 నెలల కాలంలో పెద్ద ఎత్తున సంక్షేమాన్ని అందించామని తెలిపారు. మరీ ముఖ్యమంత్రి బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట వేశామన్నారు. రాజకీయంగా మనల్ని విభేదించే ప్రతిపక్షాలు సైతం దీన్ని అంగీకరించే పరిస్థితి ఉందని చెప్పారు. ప్రభుత్వం ఇంత చేస్తుంటే చంద్రబాబు, ప్రతిపక్ష పార్టీలు, ఓ వర్గం మీడియా మాత్రం ఓ పథకం ప్రకారం దుష్ప్రచారం సాగిస్తున్నారని విమర్శించారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు వల్ల ప్రజలకు జరిగిన మంచి ఏమీ లేదన్నారు. బియ్యంలో రెండు రాళ్లు వస్తే కేవలం ఆ రెండు రాళ్ల గురించి మాట్లాడే పరిస్థితి ఉందని, మిగిలిన బియ్యం ఎంత బాగున్నాయో మరుగున పెడుతున్నారని అన్నారు. వైఎస్ జగన్మోహన్రెడ్డి సీఎం అయ్యాక అవినీతికి ఆస్కారం లేకుండా డీబీటీ, నాన్ డీబీటీ కింద ఏకంగా 4.69 లక్షల కోట్ల లబ్ధిని చేకూర్చామని గుర్తు చేశారు. ఎంతో మంది ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాజకీయ పదవులు ఇచ్చిన ఘనత వైఎస్ జగన్మోహన్రెడ్డిదని అన్నారు. ఈ విషయాలన్నింటినీ బస్సు యాత్ర ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్దామని పిలుపునిచ్చారు. వైసీపీ అధికారంలో ఉండడం వల్లే ప్రజలకు మంచి చేసే అవకాశం వచ్చిందని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. నగరంలోని 50 డివిజన్లతో పాటు నాలుగు పంచాయతీల నుంచి పెద్ద ఎత్తున జనసమీకరణ చేసి బస్సు యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మనమంతా వైసీపీ కార్యకర్తలమేనని, సీఎం జగన్మోహన్రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ ఒకరికి ఒకరిని కలుపుకుంటూ బస్సుయాత్రకు సిద్ధం కావాలని తెలిపారు.

## వైసీపీకి మద్దతుగా నిలవాలి

సామాజిక సాధికార బస్సుయాత్రకు ప్రతి ఒక్కరూ తరలివచ్చి వైసీపీకి మద్దతుగా నిలవాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నర్సింహయ్య కోరారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పెద్దపీట వేస్తున్న వైఎస్ జగన్.. అభినవ పూలే, అభినవ అంబేడ్కర్ అని కొనియాడారు. గతంలో చంద్రబాబు ఓటు బ్యాంకు రాజకీయాలు చేశారని, ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాయని కాబట్టి మరోసారి కల్లిబొల్లి కబుర్లు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు మాటలను ప్రజలు



విశ్వసించే పరిస్థితి లేదన్నారు.

## ఆదర్శప్రాయంగా వైఎస్ జగన్ పాలన

వైఎస్ జగన్మోహన్రెడ్డి పరిపాలన ఆదర్శప్రాయంగా కొనసాగుతోందని జెడ్పీ చైర్పర్సన్ గిరిజమ్మ తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట వేసిన ఘనత సీఎం జగన్దేనని చెప్పారు. గతంలో చంద్రబాబు దళితులను అవమానించారని, మైనార్టీలపై కేసులు కూడా పెట్టారని గుర్తు చేశారు. 2024లో మరోసారి జగన్ను సీఎం చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతపురంలో జరిగే బస్సుయాత్రను విజయవంతం చేయాలని కోరారు.

## జగన్పై అభిమానం చాటుకుందాం

అనంతపురంలో జరిగే సామాజిక సాధికార బస్సుయాత్రను విజయవంతం చేసి సీఎం జగన్పై మనకున్న అభిమానాన్ని చాటుకుందామని ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు పిలుపునిచ్చారు. బస్సు యాత్ర సన్నాహక సమావేశంలో వైసీపీ నగర అధ్యక్షుడు చింతా సోమశేఖరరెడ్డి, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ ఫయాజ్, ఆర్టీసీ రీజనల్ చైర్పర్సన్ మంజుల, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గౌస్బేగ్, వక్ఫ్బోర్డు జిల్లా చైర్మన్ కాగజ్ఘర్ రిజ్వాన్, బీసీ సెల్ రీజనల్ ఇన్చార్జ్ రమేష్గౌడ్, సాంస్కృతిక విభాగం రీజనల్ ఇన్చార్జ్ రిలాక్స్ నాగరాజు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎగ్గుల శ్రీనివాసులు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సైఫుల్లాబేగ్, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్కుమార్,, జేసీఎస్ కన్వీనర్లు చింతకుంట మధు, బోయ లక్ష్మన్న, రాజీవ్ కాలనీ సర్పంచ్ ఆశాబి, వక్ఫ్బోర్డు డైరెక్టర్ ఖాజా, ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షుడు పెన్నోబులేసు మాట్లాడారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు జరిగిన మంచిని వివరించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతలు తీసుకుని బస్సుయాత్ర విజయవంతానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఎవరికైనా చిన్నచిన్న అభిప్రాయ విభేదాలు ఉంటే పక్కనపెట్టి అందరూ సమిష్టిగా జగనన్న సైనికులుగా ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. 2024 ఎన్నికల్లో వైసీపీని మరోసారి అధికారంలోకి తెద్దామని, జగన్ను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుని ప్రజలకు సంక్షేమ పాలన అందిద్దామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. కాగా అంతకుముందు రాజు బృందం ఆధ్వర్యంలో బస్సుయాత్రపై ఆలపించిన గీతాలు అలరించాయి.





# వైభవంగా శ్రీవారి ముక్కోటి ఏకాదశి

మొదటి పేజీ తరువాయి

ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని ఆలయ కమిటి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు గావించారు.

**భక్తులకు కిక్కిరిసిన నృసింహాలయం :**

ప్రతియేటా ఖాద్రీ నృసింహాలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలను ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతోంది. అందులో భాగంగా ఆలయ కమిటి పర్యవేక్షణలోజరగగా.. ఉదయం నుండే శ్రీవారి దర్శనానికి భక్తాదులు పోటెత్తారు. భక్తుల దర్శనానికి సర్వదర్శనంతో పాటు ప్రత్యేక దర్శనం కల్పించారు. కదిరి పట్టణంతో పాటు అనంతపురం, పుట్టపర్తి, మదనపల్లి, పరిసరాల మండలాల భక్తులు తరలిరావడంతో స్వామి ఆలయంలో పాటు తిరుమాఢ వీధుల క్రిక్కిరిశాయి.స్వామి వారి దర్శనం మహిళా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామి వారిని దర్శించుకొంటూ.. గోవిందా.. గోవిందా అంటూ స్వామి వారిని స్మరించుకొన్నారు. సాయంత్రం వరకు స్వామి దర్శనమివ్వగా, అనంతరం మాఢ వీధులలో స్వామి వారిని ఊరేగింపు నిర్వహించి ఆలయానికి తీసుకొచ్చారు. ఉత్తర రాజగోపురం ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకొంటే పాపవిముక్తితో పాటు ఏడాది పొడవునాకుటుంబ సభ్యుల సుఖ సంతోషాలతో పాటు,ఆయురారోగ్యాలతో ఉంటారని భక్తుల విశ్వాసం. ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కదిరి డీఎస్పీ శ్రీలత పర్యవేక్షణలో పట్టణ సీఐ నారాయణరెడ్డి, ఎస్ఐలు చర్యలు చేపట్టారు. భక్తులకు ట్రాఫిక్ సమస్య లేకుండా పట్టణంలోనే టవర్క్లాక్ వద్దనే ఆపివేశారు. అలాగే హిందూపురం, బెంగుళూరు వైపు వెళ్లే బస్సులను కోనేరు ప్రాంతంలోని ఆపివేసి, భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకొన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ కమిటి సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**స్వామి వారిని దర్శించుకొన్న టిడిపి ఇన్చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ దంపతులు :**

ముక్కోటి పర్వదినం పురస్కరించుకొని పట్టణంలోని శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలోని ఉత్తర రాజగోపురం కింద కొలువైన శ్రీస్వామి వారిని కదిరి నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ కందికుంట వెంకటప్రసాద్, కందికుంట యశోదాదేవి దంపతులు దర్శించుకొన్నారు. కందికుంట వెంకటప్రసాద్ రాక అధికారులు స్వాగతం పలికారు.

## వినియోగ దారుల హక్కుల పట్ల అవగాహన ఉండాలి : డిఎమ్‌హెచ్ఓ



అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : డిసెంబర్ 24 జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవమును పురస్కరించుకొని డి.ఎం.హెచ్.ఓ డా ఈబిదేవి అధ్యక్షతన కార్యాలయంలో శని వారం అవగాహన సదస్సు నిర్వ హించారు. అవగాహన సదస్సు కు అతిథులుగా వినియోగదారుల హక్కుల పరిరక్షణ సంస్థ అధ్య క్షులు మోహన్ ,కార్య దర్శి అసదుల్లా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వినియోగదారుల హక్కులు మరియు భాద్యతల పట్ల అవగాహన కలిగి ఉండాలని ,వస్తువులు లేదా సేవాలలో లోపస్లున్నట్లైతే వినియోగదారుల కమిషన్కు వెళ్లి తగిన పరిహారం పొందవచ్చున్నారు ,వైద్యులు రోగుల పట్ల ఆప్యాయతగా ఉండాలన్నారు అనవసరమైన పరీక్షలు చేయకుండ ,అవసరాలు మేరకే వైద్యం చేయాలన్నారు. అలాగే కర్పోరేటు హాస్పిటల్స్ లో కూడ అనవసరమైన పరీక్షలు చేయకుండ అవసరాలు మేరకే చికిత్స చేయమన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ ఈ బి దేవి, మాట్లాడుతూ వినియోగదారులు అందరూ సంపూర్ణ అవగాహనా కలిగి ఉండాలని తెలిపారు. వినియోగదారులు ఏ రకమైన వస్తువును ఐన కొనేముందు తయారిధారి. కంపెనీ పేరు. తయారీ తేదీ, ఎక్సపెరి తేదీ. దాని రేటు తప్పక చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఐ.ఓ డా .యుగంధర్, డాక్టర్ సుజాత, డా నారాయణస్వామి. డా రవిశంకర్,డా గంగాధర్ రెడ్డి ,డియంఓ ,ఓబులు ,ఏ.ఓ గిరిజామనోహర్ ,కార్యాలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ మూర్తి, విజయభాస్కర్ రెడ్డి, మాస్ మీడియా అధికారి. ఉమాపతి, డెప్యూటీ. డెమో త్యాగరాజ్. ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ పోటీల్లో సత్తా విజయంతో తిరిగిరావాలి

**– ఏపీ సాఫ్టుబాల్ సీఈఓ సి.వెంకటేసులు**



**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో ఈనెల 25 నుం డి 28వ తేదీ వరకు జరిగనున్న సీనియర్ ఫెడరేషన్ కప్ సాఫ్ట్బాల్ జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటి విజయంతో తిరిగిరావా లని సాఫ్ట్ బాల్ సంఘం ఏపీ సీఈఓ సి. వెంకటేసులు ఆకాంక్షించారు. అనంతపురం ఆర్‌డిటి స్టేడియంలో వారం రోజులపాటు ఏపీ పురుషుల, మహిళా జట్లకు జరిగిన శిక్షణ ముగింపు సందర్భంగా శనివారం సందర్భంగా క్రీడాకారులకు క్రీడాదుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సాఫ్ట్బాల్ అసోసియేషన్ సీఈఓ సి.వెంకటేశులు, రాష్ట్ర కార్యదర్శి సి.నాగేంద్ర, కోచ్ లు బద్రి, సాయి, సింహాద్రి హాజరయ్యారు. సి. వెంకటేశులు సీఈఓ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఏపీ సాఫ్ట బాల్ కు ప్రత్యేక గుర్తింపు ఉందని గుర్తింపును అలాగే కొనసాగించాలన్నారు. ఏపీలో సాఫ్ట్బాల్ క్రీడ అభివృద్ధి కోసం ఆర్డిటి ఎంతో సహాయ సహకారాలు అందిస్తోందని, ఇందుకు రాష్ట్ర సాఫ్ట్బాల్ అసోసియేషన్ తరపున ఆర్డీటీ ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంచో ఫెర్రర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జట్టు సభ్యులందరూ కలిసికట్టుగా శ్రమించి జాతీయస్థాయిలో ఏపీ కీర్తి ప్రతిష్టలను జాతీయస్థాయిలో ఇనుమడింప జేయాలన్నారు.

## అయ్యప్ప స్వామి పడిపూజ..

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలో ఆకుల రాఘవేంద్ర ఇంటి నందు అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాన్ని ఉదయం 11 గంటలకు శబరిమల మున్ మేల్ శాంతి బ్రహ్మశ్రీ శ్రీ దామోదరన్ పొట్టే స్వామి వారి అమృత హస్తములతో పడిపూజ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. శబరిమల మున్ మేల్ శాంతి గారినీ పూర్ణకుంభముతో ఆహ్వానం చేసి మహా పడిపూజ నిర్వాహన అనంతరం మహా మంగళారతి అనంతరం తీర్థప్రసాదాలు భిక్షను అయ్యప్ప స్వామికి ఏర్పాటు చేయడం దామోదరం పుట్టి స్వామిని శాలువాతో సన్మానం చేయడం జరిగింది. పడి పూజ కార్యక్రమం లో రంగాచారి గురు స్వామి ఆధ్వర్యంలో బజన జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల రాఘవేంద్ర స్వామి,రాజా రమేష్ స్వామి , కేశవరెడ్డి స్వామీ , సాయి నారాయణ స్వామీ,లక్ష్మీనారాయణ స్వామీ , కాటమయ్య స్వామి, మణికంఠ అయ్యప్ప స్వామి, శివ స్వాములు, భవాని అన్ని మాలా ధారణ స్వాములు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలి : జాయింట్ కలెక్టర్

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** యువత, విద్యార్థులు, మహిళలు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తి మండలం జగరాజుపల్లి మోడల్ స్కూల్‌లో జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఆడుదాం ఆంధ్ర " కార్యక్రమంపై ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. మోడల్ స్కూల్ ప్రాంగణంలో విద్యార్థుల తో కలిసి యోగ ఆసానాల కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఉదయభాస్కర్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ , కోచ్ లు,పిడి లు, పిఈటి లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం ఈనెల 26 నుంచి ఆడుదాం ఆంధ్ర క్రీడోత్స వాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో క్రీడలలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. 15 ఏళ్లు పైబడిన అన్ని వయస్సు కలిగిన వారం దరూ ఈ క్రీడల్లో పాల్గొనవచ్చునని తెలిపారు. ముఖ్యంగా శారీరక మానసిక దృఢత్వం పెంపొందించే ఉద్దేశంతో మరియు క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభా పాటవాలను వెలికి తీసేందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో "ఆడదాం ఆంధ్ర" కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు.



విద్యార్థులతో కలిసి యోగా నిర్వహిస్తున్న జాయింట్ కలెక్టర్

క్రీడలలో ఆసక్తి ఉన్నవారు అందరూ ఆన్లైన్ రిజిస్ట్రేషన్లు చేసుకుని స్వచ్ఛందంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాల్లో పాల్గొన వచ్చునని తెలిపారు. క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ , బ్యాడ్మింటన్ లాంటి ఐదు క్రీడాంశాలలో మహిళలు, పురుషులకు వేరువేరుగా గ్రామ సచివాల య, మండల, నియోజకవర్గ జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ కోరా రు. ఆడదాం ఆంధ్ర అవగాహన ర్యాలీ మోడల్ స్కూల్ నుండి బయలు దేరి జగరాజు పల్లి గ్రామం లోని వీధుల ద్వారా తిరిగి మోడల్ స్కూల్ కు చేరుకుంది.

## విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని వేమన ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువు తున్న విద్యార్థులకు వరుసగా రెండవ ఏడాది అందజేస్తున్న ట్యాబ్ లను కదిరి శాసనసభ్యులు డాక్టర్ పి వి సిద్దా రెడ్డి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత విద్యారంగంలో ఎన్నో విప్ల మాత్మకమైన మార్పు లు తీసుకు వచ్చారని తెలిపారు. వరుసగా రెండవ ఏడాది 8వ తరగతి చదువు తున్న విద్యార్థులకు ఫ్రీ లో డెడ్ ట్యాబ్ లను రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ పాఠశాల లోనూ ప్రతి పిల్లవానికి అందజేయడం జరుగు తున్నదన్నారు. జగనన్న పేద విద్యార్థుల కోసం అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, వసతి కానుక, జగనన్న గోరుముద్ద లాంటి అనేక కార్యక్ర మాలతో ప్రతి పేద విద్యార్థి ఉన్నత చదు వులు చదివేందుకు అవకాశం కల్పించా రన్నారు. నాడు- నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ సాయి పాఠశాలలకు దీటుగా అన్ని సౌకర్యాలతో తీర్చిదిద్దారన్నారు. ఆంగ్ల మాధ్యమాన్ని అందుబాటులో ఉంచడమే కాకుండా డిజిటల్ తరగతులను విద్యార్థులకు అందుబా



టులోకి తీసుకొచ్చారన్నారు. ఈ అవకాశం గతంలో ఎప్పు డూ లేదని ప్రతి విద్యార్థి కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కొని ఉన్నత విద్యను అభ్యసించాలని ఉన్నత శిఖరాల అధిరోహిం చాలని విద్యార్థులకు సూచించారు. పేద ప్రజల కోసం పేద విద్యార్థుల కోసం జగనన్న చేపట్టిన కార్యక్రమాలకు కృతజ్ఞతగా ప్రజలందరి తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధి కారి చెన్న కృష్ణ, ఉపాధ్యా యులు, వైసిపి నాయకులు పరికి సాధిక్, కొలిమి జిలాన్ కౌన్సిలర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి వేడుకలు

**– ఉత్తర ద్వారం ద్వారా స్వామిని దర్శించుకున్న భక్తులు**

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని మండలంలోని శ్రీరంగాపురం రంగనాథ స్వామి ఆలయంలో బెలుగుప్పలోని నగరేశ్వర స్వామి ఆలయంలో వెలసిన వెంకటేశ్వర స్వామి, రామసాగరం సమీపమున పెన్నా నది ఒడ్డున బూదగుమ్మలో వెలసిన వెంకటరమణ స్వామి ఆలయాలలో ముక్కోటి ఏకాదశి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి స్వాములవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి స్వామి వారిని పూలతో సుందరంగా అలంకరించి అనంతరము స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. ఇందులో భాగంగా పలు గ్రామాల నుండి శ్రీరంగాపురం, బెలుగుప్ప, బూదుగుమ్మ గ్రామాలకు భక్తులు అధిక సంఖ్యలో ఉత్తర ద్వారం ద్వారా వెళ్లి స్వామివారి దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయాల్లో రాత్రికి భజన కార్యక్రమంలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



## సెయింట్స్ ఆన్స్ పాఠశాలలో అంబరాన్నింటిన క్రిస్మస్ సంబరాలు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని కళ్యాణదుర్గం రోడ్డులో ఉన్న సెయింట్ ఆన్స్ పాఠశాలలో క్రిస్మస్ సంబరాలు శనివారం అంబరాన్నెంటేలా సాగాయి. ముఖ్య అతిథులుగా ఫాదర్ జోసెఫ్, పాధర్ ప్రతాప్ హాజరై విద్యార్థులకు క్రీస్తు సందేశాన్ని వినిపించారు. విద్యార్థులకు ఎల్లాప్పుడు ఏసు ఆశీస్సులు ఉండాలని, వారి ఉన్నతి తోడుగా ఉండాలని ప్రార్థించారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయులు సిస్టర్ అనిలా, సిస్టర్ మేరీ ఫాల్ క్రిస్మస్ ప్రాముఖ్యతను చక్కగా వివరించారు. అనంతరం విద్యార్థులు నాటికలను ప్రదర్శిం చారు. మరికొందరికి ఆటలపోటిలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ,విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందము, అధ్యాపక బృందము, పాల్గొన్నారు.



# ఉత్కంఠగా జిల్లా స్థాయి ఎద్దుల బండ్ల పోటీలు

**-జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర నారాయణ**

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మేజర్ పంచాయతీ పరిధిలోని గుమ్మయగారిపల్లిలో వెలసిన శ్రీ మారెమ్మ దేవి దేవాలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా జిల్లా స్థాయి ఎద్దుల బండ్ల పోటీలు ముక్కోటి ఏకాదశి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, పెనుకొండ ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర నారాయణ హాజరై జెండా ఊపి ఎద్దులబండ్ల పోటీలను ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా మారెమ్మ దేవాలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా జిల్లా స్థాయి ఎద్దుల బండ్ల పోటీలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఎద్దుల బండ్ల యజమానులు అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎద్దుల బండ్ల పోటీల్లో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాల గుండ్లకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మాల గుండ్ల ను ఘనంగా సత్కరించారు. ఎద్దుల బండ్ల పోటీలలో 62మంది రెండు వేల నగదు చెల్లించి, పోటీలలో



పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ దేవరాజు స్వామి, మండల కన్వీనర్ లక్ష్మీ నరసప్పా, ఎంపిపి ప్రమీల మూర్తి, జిల్లా సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్, రైతు విభాగం అధ్యక్షులు పాటూరి శంకర్ రెడ్డి, అగ్రి డైరెక్టర్ లక్ష్మిరెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నూర్ మోహమ్మద్, సర్పంచ్ సరోజా నాగే నాయక్, ముసలి రెడ్డి, గంగి రెడ్డి, తులసి కుమార్, వెంకటేష్, శంకర్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, ప్రతాప్ రెడ్డి, శంకర, రమణ, లక్ష్మీనరసుతో పాటు దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ప్రజాప్రతినిధులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రారంభమైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వైకుంఠ ఏకాదశి వేడుకలు

**- ఆలయ అభివృద్ధి కమిటీ**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని శ్రీనివాస నగర్లో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి మహోత్సవ వేడుకలు ఈనెల 22వ తేదీ నుండి 24వ తేదీ వరకు అత్యంత వైభవంగా ఆలయ అభివృద్ధి కమిటీ వారు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మొదటి రెండు రోజులు అంకురార్పణ కలశ స్థాపన తిరుమంజన సేవ కుంకుమార్చన, మూలవిరాట్ స్వామి వారికి పంచామృతాభిషేకం, విశేష అలంకరణ అర్చన గావించారు. అనంతరం భక్తాదులకు వైకుంఠ ద్వార దర్శనము ద్వారా అవకాశం కల్పించారు. సాయం కాలం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ



మహోత్సవం కూడా అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని కమిటీ వారు తెలిపారు. అర్చకులు రాజేష్ ఆచార్యులు మోహన్ స్వామి వారు వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ స్వామివారికి ప్రత్యేక పూజలతో పాటు ప్రత్యేక అలంకరణ గావించిన వైనం అందరిని ఆకటు కుంది. వందలాదిమంది ఈ వేడుకలను దర్శించేందుకు క్యూలో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ వారు భక్తాదులకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఈ వేడుకలు ఆదివారంతో ముగుస్తాయని కమిటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, చెన్నం శెట్టి శ్రీనివాసులు, జింక రాజేంద్రప్రసాద్, చెన్నం శెట్టి రమేష్ కుమార్, వాలంటీర్లు పాల్గొన్నారు.

# రీ-సర్వే ను పక్కాగా చేపట్టాలి

**- జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్**





**పెనుగొండ, మేజర్ న్యూస్ :** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం ఈ సర్వే కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, అందువల్ల గ్రామాల్లో రీ - సర్వే పనులను పకడ్బందీగా పూర్తిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు. పెనుగొండ సబ్ కలెక్టర్ కార్యాలయంలోని భువన విజయం నందు జిల్లాలో మూడో విడత రీసెర్వేపై అమలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ల్యాండ్ సర్వే సహా సంచాలకులు రామకృష్ణ, సర్వే సిబ్బంది, మండల సర్వేర్లు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఆయా గ్రామాలలో రైతులకు సంబంధించిన హద్దులు చూపించి రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో రాళ్లను పాతించా లని ఆదేశించారు. సర్వే టీం గ్రౌండ్ టూ థింగ్ గ్రౌండ్ వాల్యుయేషన్ ప్రక్రియను ప్రభుత్వ నిబంధన ల మేరకే చేపట్టాలని రీ సర్వే పనులను పక్కాగా చేయకపోతే చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. రోజుకి 75 ఎకరాల నుంచి 80 ఎకరాల వరకు రీ సర్వే కార్యక్రమం వేగవంతం చేయాలని సర్వేలను ఆదేశించారు. రాత్రింబవళ్లు కష్టపడి మంచిగా పని చేయాలని సర్వేయర్లు హెచ్చరించారు. రిసర్వ్ సక్రంగా జరిగితే భూ సమస్యలు రావని తెలిపారు. 121 గ్రామాలలో రీ సర్వే చేయాలని తెలిపారు. సర్వేర్ల కథలు చెప్పకండి జాగ్రత్తగా మీ విధులను నిర్వర్తించాలని హెచ్చరించారు. రీ సర్వేలో కదిరి డివిజన్ చాలా వెనకబడి ఉన్నదని ఇతర మండలాల నుంచి సర్వేర్లు తెప్పించుకొని రి సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని తెలిపారు. ప్రతి సర్వేరు ప్రతి ఒక్క సర్వే నంబర్ పై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. సికెపల్లి మండలంలో, కొత్తచెరువు, బుక్కపట్నం తనకల్లు, ఆమడగురు, ఒడిసి, రీసెర్వేల్లో చాలా వెనకబడి ఉన్నాయని తెలిపారు. త్వరలో జరిగే సమావేశానికి సమగ్ర రీ సర్వే ఉండిన నివేదికలనుఅందజేయాలని సర్వేర్ సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని మండలాల సర్వేర్లు, బృందము తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర యూత్ పబ్లిసిటీ కార్యదర్శిగా వ్యాపారం పెద్దప్ప

**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ సంఘం యూత్ పబ్లిసిటీ కార్యదర్శిగా వ్యాపారం పెద్దప్ప ఎన్నికైనట్లు జిల్లా కురుబ సంఘం కమిటీ తెలియ పరిచారు. శ్రీ సత్య సాయి జిల్లా బత్తలపల్లి మండలం



రామాపురం గ్రామానికి చెందిన వ్యాపారం పెద్దప్ప కురుబ సంఘం కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనడంతో గుర్తించిన రాష్ట్ర కార్యవర్గం వ్యాపారం పెద్దప్పకు కార్యదర్శిగా పదవి ఇచ్చారు. ఎన్నికైన పెద్ద పను పలువురు అభినందించారు.

## భక్త కనకదాసు విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

**-కార్యక్రమంలో పాల్గొన్న సామకోటి**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం కంచి సముద్రం గ్రామంలో శ్రీ భక్త కనకదాసు విగ్రహ ప్రతిష్టాపన కొరకు భూమి పూజ మహోత్సవ కార్యక్రమం కురువ కురుబ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గురవయ్యల ఆటలతో ఆడపడుచుల జ్యూతులతో అంగరంగ వైభోగంగా భూమి పూజ కార్యక్రమం జరిగింది. శ్రీ సత్యసాయి జిల్లా కురుబ సంఘం అధ్యక్షులు శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు కేసాని ఆదినారాయణ పాల్గోన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రొద్దం మండలం కంచి సముద్రం నందు కురుబ బాంధవులతో కలిసి శ్రీ సత్యసాయి జిల్లా లో ఉన్నటువంటి కురుబ కుటుంబ సభ్యుల ఏకతాటిపై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాగరాజు, తదితరులు మండల కంచి సముద్రం కురుబ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కదిరి గేటు నిర్వాసితులకు భారీ ఊరట

**-మరో నాలుగు వారాలు స్టే పొడిగిస్తూ ఉత్తర్వులు**

**ధర్మవరం మేజర్ న్యూస్** ధర్మవరం పట్టణంలోని కదిరి గేటు నిర్వాసితులకు భారీ ఊరట లభించింది. కదిరి గేటు వద్ద రోడ్డుకు ఇరువైపులా ఉన్న గృహాలను తొలగించకుండా మరో నాలుగు వారాలు స్టే పొడిగిస్తూ హైకోర్టు న్యాయమూర్తి రఘునందన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో మరికొంత కాలం నిర్మాణాల తొలగింపునకు బ్రేకులు పడడంతో బాధితులు ఊపిరి పీల్చుకున్నారు. ఫ్లై ఓవర్ నిర్మాణంలో భాగంగా ప్రభుత్వం కదిరి గేటు ఇరువైపులా వందలాది సంవత్సరాల నుంచి నివాసం ఉంటున్న వారి ఇళ్లను తొలగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. బాధితులకుఅందిస్తున్న నష్టపరిహారం న్యాయబద్ధంగా లేదంటూ పలువురు బాధితులు మరింత పరిహారం పెంచి ఆదుకోవాలని అధికారులను మొరపెట్టుకున్నారు. అయితే అధికారులు సరైన న్యాయం చేయలేదన్న ఆవేదనతో కొందరు బాధితులు కోర్టును ఈ ఏడాది జనవరిలోఆశ్రయించారు. జనవరిలో హైకోర్టు న్యాయమూర్తి జయ సూర్య స్టే ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులుఈనెల 22వ తారీకు ముగియ నుండగా మరోసారి తొలగించడానికి అధికారులు ప్రయత్నించగా మళ్లీ బాధితులు కోర్టును ఆశ్రయించారు. దీంతో ఆర్ సి నెంబర్ 1318/2019 (ఎఫ్) హైకోర్టు న్యాయమూర్తి రఘునందన్ రావు ఈనెల 22వ తేదీ నుంచి మరో నాలుగు వారాలు పాటు స్టే పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సంబంధిత ఆర్డీవో రమేష్ రెడ్డి, తాసిల్దారు యోగేశ్వరి దేవి, రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంజీవయ్యలకు జనవరి నాలుగో తేదీ లోపు నోటీసులు జారీ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# రామగిరిలో ముక్కోటి ఏకాదశి వేడుకలు..

**-స్వామివారిని దర్శించుకున్న మాజీ మంత్రి పరిటాల సునీత పరిటాల శ్రీరామ్...**



**రామగిరి మేజర్ న్యూస్:** ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్క రించుకొని రామగిరి మండల కేం ద్రంలో ఉన్న తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శని వారం ఏకాదశి పర్వదినాన్ని పుర స్కరించుకొని మాజీ మంత్రి పరి టాల సునీత పరిటాల శ్రీరామ్ కుటుంబ సభ్యులు శ్రీవారిని దర్శించుకుని పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం ఉత్తర ముఖ ద్వారం నుంచి వెళ్లి ఆలయంలో వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ఆ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్నారై యశస్వి బొద్దులూరి అరెస్టుని ఖండిద్దాం

**- బికె పార్థసారథి**

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జ్ బికె పార్థసారథి మాట్లాడుతూ అమెరికాలో సాఫ్టువేరు ఇంజనీరుగా వృత్తి బాధ్యతలు నిర్వహిస్తూ, భార్యాపిల్లలతో నివసిస్తున్న యష్శ్వి అనారోగ్యంతో ఉన్న తన తల్లిని పరామర్శించడానికి శనివారం హైదరాబాద్ విమానాశ్రయంలో దిగగానే, జగన్ రెడ్డి నియంత ప్రభుత్వం పొంచి ఉండి అరెస్ట్ చేయడం దుర్మార్గం అన్నారు. ఒక ఎన్నారై స్వేచ్ఛగా తన అభిప్రాయాల్ని వెల్లడించే హక్కుని కాలరాసి, అదేదో రాజద్రోహ నేరంలాగా ఎయిర్పోర్టులో దిగగానే అరెస్ట్ చేయాలనే దుర్బుద్ధితో పన్నాగం వేయడం జగన్ ప్రభుత్వ దుర్మార్గాన్ని సూచిస్తోంది. ఇటువంటి అప్రజాస్వామిక నిర్బంధాన్ని ఖండిద్దామన్నారు. వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేద్దాం అంటూ తెలియజేశారు.



# 17వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక

**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం మండలం ఉపాధి హామీ పథకం 2022-23 ఆర్థిక సంవత్సరం సంబంధించి 17వ విడత సామాజిక తనిఖీలో భాగంగా మండలంలోని 19గ్రామ పంచాయతీలలో జరిగిన 11కొట్ల81లక్షల4వేల రూపాయల ఖర్చుతో జరిగిన ఉపాధి హామీ పనులకు సామాజిక తనిఖీ నిర్వహించారు. 19 గ్రామ పంచాయతీలకు జరిగిన పనుల పరిశీలనలో రికవరీ రూ. 56,400లు ఆదేశించారు. అందుకు సంబంధించిన ప్రజా వేదికను ఎంపిడిఓ ఆఫీసు ప్రాంగణము నందు పి చంద్రశేఖర్, మండల అధ్యక్షులు అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పథక సంచాలకులు విజయేంద్ర ప్రసాద్, ఎంపిడిఓ రాబర్ట్ విల్సన్, ఎపిడిలక్ష్మీనారాయణ, ఎస్ఆర్పి కాంతయ్య, ఎపిఓ హారున్ రషీద్, ఉపాధి సిబ్బంది మరియు సామాజిక తనిఖీ బృందం హాజరయ్యారు.



## సాధన ఉన్నత పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు



కదిరి, మేజర్ న్యూస్ : సాధన ఉన్నత పాఠశాలలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుక లను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో సర్వమత సమ్మేళనాని కి, మతసా మరస్యానికి సాంప్రదాయ, సంస్కృతులకు మేలవించే విధంగా ఈ కార్యక్ర మాన్ని నిర్వహించడం జరిగిం ది. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాదిక్ భాషా శాంతి, సహనము, మతసా మరస్యం పట్ల విద్యార్థుల్లో ఎటువంటి లక్షణాలను పెంపొం దించుకోవాలో ఆయన తన ప్రసంగంలో వివ రించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గౌస్ పీర్, విద్యార్థు లను ఉద్దేశించి భిన్నత్వంలో ఏకత్వాన్ని ఎలా పెంపొందించుకోవాలి అనే తమ విలువైన ప్రసంగాన్ని అందించారు . కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థు లు పాల్గొన్నారు .

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న వైసీపీ నాయకులు



రొళ్ల, మేజర్ న్యూస్ : రొళ్ల మండలంలోని కొత్త పాళ్యం గ్రామంలో వెలసిన శ్రీదేవి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామిని వైస్సార్సీపీ నాయకులు హరిసముద్రం న్యాయవాది అశ్వర్థ నారాయణ శని వారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని దర్శించుకున్నారు. ఉత్సవంలో శ్రీదేవి, గోదాదేవి, భూదేవిసమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో ఏకాదశి పర్వ దినం పురస్కరించుకొని మూలవిరాట్, ఉత్సవ దేవతలకు ప్రత్యేక అలంకరణ చేశారు.మహా మంగళరాతి, అభిషేకం తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యాకులు పాల్గొని స్వామి వారి ఉత్తర ద్వారా దివ్య దర్శనం చేసుకున్నారు.

## కామధేనువు వాహనంపై శ్రీమణికంఠుడు



ఓబుళదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొత్త పల్లి బంగారు బండపై వెలసిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామివారి నవరాత్రి ఉత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం 36వరోజు ప్రత్యేకం గా అలం కరించిన కామదేనువు వాహనంపై శ్రీమణి కంఠడు ఊరేగింపు నిర్వహించారు. ఓడిచెరువు, వడ్డివారిపల్లి, ఎం.కొత్తపల్లి తది తర గ్రామ పురవీధుల్లో భక్తుల దర్శనర్థం ఊరేంగింపు నిర్వ హించినట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనే యులు నాయుడు తెలిపారు. టైలర్ శ్రీనివాసులు వందలాది మంది భక్తులకు తీర్థప్ర సాదాలు అందిం చగా, అయ్యప్పస్వామి మాల ధారణ భక్తులకు సచివాలయం ప్రవీణ్ కుమార్ రెడ్డి రాత్రి పూట అల్పాహారం బిక్ష ఏర్పాటు చేసినట్లు అయన తెలిపారు.

## ఖాద్రీశుడి భక్తులకు అన్నదానం



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : కదిరి పట్టణంలో శని వారం ముక్కోటి ఏకా దశి పర్వదినం సంద ర్భంగా ఉత్తర రాజగోపురం కింద ఉన్న శ్రీమత్ కదిరి లక్ష్మీ నరసింహ స్వామి నీ దర్శించుకున్నం దుకు భక్తులు పోటెత్తా రు. ఈ సందర్భంగా స్వామివారి దర్శనం కోసం వచ్చిన భక్తుల ఆకలి తీర్చాలన్న కోరిక తో వైఎస్ఆర్సిపి మైనా ర్టీ నాయకులు మక్బుల్ అహమ్మద్ అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. సందర్భంగా భక్తులకు నేరుగా మ క్బుల్ అన్నదానం చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఖాద్రి లక్ష్మీనరసింహ స్వామి దర్శించుకు నేందుకు పెద్ద ఎత్తున భక్తులు వస్తారని వారి సేవను తరించాలన్న కోరిక మేరకు ఈ అన్న దాన కార్యక్రమం ఏర్పా టు చేసినట్లు తెలి పారు. స్వామి వారి ఆశీస్సులు ప్రతి కుటుం బం ఉండాలని, ప్రజ లంతా సుఖసం తోషాలతో గడపాలని కోరుకుం టున్నట్లు తెలియజే శారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు దాదా పీర్, నాయుడు, జంపాల నాగేంద్ర, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## వడ్డెర్లకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలం లోని రెడ్డి పల్లి తిప్పయ్యగారి పల్లి, బాపన కుంట, సి. కువరపల్లి ,తోలేటి పల్లి చంద్రాయునిపల్లి ఎన్ యనుములవారిపల్లి, నల్లసింగయ్య గారి, కొత్త బత్తలపల్లి లో శనివారం వడ్డెర సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మల్లెల జయరాం పర్యటిస్తూ.. వడ్డెరలను చైతన్య పరుస్తూ వడ్డెర్లకు రాజకీయ ప్రాధాన్యతకై అవగాహన కల్పిం చారు. వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేర్చాలని, వడ్డెర హక్కులపై అవగాహన కలిగిస్తూ తిరగడం జరుగుతున్నదన్నారు. ఈ కార్య క్రమంలో సీనియర్ నాయకులు పల్లపు జయచంద్ర మోహన్, జిల్లా యూత్ అధ్య క్షులు వడ్డే నాగార్జున, సత్యనారాయణ, నాగరాజు, కుంచపు శీన, గౌరమ్మ ,చందన, విజయ, శంకర పాల్గొన్నారు.



# వైకుంఠ దర్శనం కోసం పోటెత్తిన భక్తులు

### – సర్వాలంకార దర్శనంలో వైకుంఠ వాసుడు

**మడకశిర మేజర్ న్యూస్ :** వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని వైష్ణవ ఆలయాల్లో వైకుంఠం (ఉత్తర ద్వార ) దర్శనం కోసం విశేష సంఖ్యలో భక్తులుపోటెత్తారు. నియోజక వర్గ వ్యాప్తంగా అత్యంత భక్తి ప్రపత్తుల నడుమ సాంప్రదాయ బద్ధంగా వైభవంగా వైకుంఠ ఏకాదశి పురష్కరించుకొని ఉత్తర ద్వారాన్ని దర్శించు కున్నారు . ఏకాదశిని సందర్భంగా నీలకఠాపురంలోని శ్రీ నీలకంఠేశ్వర సామూహిక దేవాల యాల్లోను , భక్తర హళ్ళి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామీ దేవాలయం లోను , పట్టణంలోని కోట వెంకటేశ్వర స్వామి దేవాల యంలో ను , శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలోను, వెలసి న ఆలయాల్లో వెలసిన మూల విరాఠట్లకు విశేష అలంకరణలు చేసి భక్తుల సౌకర్యార్థం ఉత్తర ద్వారా ప్రవేశ మార్గాన్ని ఏర్పాటు చేశారు . వేకువజామున నుండే బక్తుల దర్శనార్థం ఆలయాలను నాయన ఆనందకరంగా అలంక రించారు . మంగళకరుడిని దివ్య మంగళ రూపాన్ని దర్శనార్థం బారులు తీరి, దర్శించుకున్నారు. ఆలయాలన్ని గోవింద నామ స్మరణలతో మార్మోగాయి. ఆలయాలు ప్రత్యేకహెూమాలు ,మహా మంగళహారతులతో అలరించాయి. ప్రధానంగా నీలకంఠాపురంలో సామూహిక దైవాలయాలకు నెల్లూరు జిల్లాకు చెందిన ఉడత వెంకట్రా వు రాజేశ్వరి దంపతులు వెండి షాటారి , పల్యం ను విరాళం అం దించి దాతృత్వం చాటుకున్నారు. అనంతరం భక్తుల మదిని పులకరిం పజేసినందుకు నీలకంఠాపురం ఆలయాల ట్రస్ట్ చైర్మన్ సునీత



రఘువీరా దంపతులు తెలంగాణ రాష్ట్ర జగిత్యాల , ఆంధ్ర రాష్ట్రం నరసరావుపేట నుండి సాంస్కృతి కళాకారులను పిలిపించి కోలాటం భక్తి గేయాలు ఆలపింపజేసి భక్తుల మదిని పులకరింపు చేశారు .వైకుంఠ ఏకాదశి పరిష్కరించుకొని నీలకంఠాపురంలో సునీత రఘు వీర్ దంపతులు పట్టణంలోని కోటా శ్రీ లక్ష్మవెంకటేశ్వరాలయం లో గుండుమల తిప్పేస్వామి దంపతులు ,ఎమ్మెల్యే ఈరన్న సైతం ఉత్తరద్వారాన్ని భక్తి ప్రపత్తుల నడుమ వెళ్లి దైవ దర్శనం చేసుకున్నారు. దేవాలయాల వద్ద అవాంఛనీయ సంఘటనలు తలెత్త కుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తూ పర్యవే క్షించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**అగళి మేజర్ న్యూస్:** మడకశిర నియోజ కవర్గం గుడిబండ మండలం రాళ్లపల్లి మజరా కల్లు రొప్ప ము గ్రామానికి చెం దిన రంగస్వామి కుమారుడు శ్రీ రంగప్ప ఇటీవల కర్ణాటకలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈనెల 3వ తేదీన భార్యతో కలిసి సర్వేయర్ శ్రీరంగప్ప కర్ణాటకలోని మధుగిరి పట్టణానికి బైక్ లో వెళుతుండగా ఎదురుగా వస్తున్న లారీ వారి బైక్ ను ఢీ కొట్టడంతో భార్యాభర్తలు ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మూడు నెలల క్రితమే వీరికి కొత్తగా వివాహం జరిగింది. ఈ సమాచారం తెలుసుకుని వారి కుటుంబానికి సర్వే బృందం వారు మృతుని స్వగ్రామానికి చేరుకుని మృతుని తల్లి పుట్టమ్మకు రూ.3లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని రిటైర్డ్ ఆర్డీడి భీమ లింగయ్య తో కలిసి అగళి మండల సర్వేయ ర్ల బృందం అందజేశారు. ఈ సందర్భంగా మృతుని తల్లి పుట్టమ్మ ను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ వారి కుటుంబానికి అండగా ఉంటామని మనో ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో అగళి మండల సర్వేయర్లు కార్తీక్, మారుతి ఉన్నారు.

## ఇజితిమా ఏర్పాట్లను పరిశీలించిన టిడిపి ఇంచార్జ్ కందికుంట

గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల కేంద్ర సమీ పంలో జనవరి 3 4వ తేదీలలో నిర్వహిం చనున్న ప్రార్థనలకు సంబంధించిన ఏర్పా ట్లను శనివారం ముస్లిం సోదరులు టిడిపి నాయకులు కలిసి టిడిపి ఇన్చార్జి కందికుంట వెంకట ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా కంది కుంట ముస్లిం సోదరు లతో కలిసి దువా నిర్వహించారు. రాజకీయాలకు అతీతంగా దైవ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని తెలిపారు. ప్రార్థనలో పాల్గొనే ముస్లిం సోదరులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ముస్లిం సోదరులతో పేర్కొన్నారు. ఏర్పా టల్లో ప్రతి ఒక్కరు పాలుపం చుకోవాలని కోరారు. టిడిపి చార్జ్ కందికుంట వెంట టిడిపి నాయకులు పాల్గొన్నారు



## టెన్త్‌లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

### – గురుకుల పాఠశాల కార్యదర్శి క్రిష్ణ మోహన్, రాజేంద్ర



గుడిబండ, మేజర్ న్యూస్ : గుడిబండ ఎంజేపీ గురుకుల పాఠశాలలో చదువుతున్న టెన్త్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాదించి పాఠశాల కు విద్యబుద్ధులు నేర్పిన గురువులకు జన్మ నిచ్చిన తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎంజేపీఏపీబీసీడబ్ల్యూ గురుకుల పాఠశాలల కార్యదర్శి క్రిష్ణ మోహన్, ఏబీసీడబ్ల్యూఓ జోన్ -4 రాజేంద్ర విద్యార్థులకు సూచించారు. శనివారం గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. తనిఖీ లో 6, 7 తరగతుల విద్యార్థులు ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ తో పాటు పిల్లలు చేసిన ప్రాజెక్టులను పరిశీలించి సంతృప్తి వ్యక్త పరచారు. విద్యార్థులకు అర్థమయ్యేలా సరళ సులభమైన పద్ధతిలో మెరుగైన బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.అనంతరం మెనూ ప్రకారం భోజనం ఏర్పాట్లు పరిశీలన చేశారు.రుచి శుచి పాటించి నాణ్యతగా ఉండడం తో సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి రుచి చూసారు. పాఠశాల లో మౌలిక సదుపాయాలు కల్పనా, సమస్యలు, పరిష్కారం చేయవలసిన పనులు తదితర వాటిపై పాఠశాల చైర్మన్ శివకుమార్, ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు.

## అయ్యప్ప స్వాములకు భోజన వసతి ఏర్పాటు

నల్లమాడ, మేజర్ న్యూస్ :

నల్లమాడ గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి యువ నాయకుడు టీడీ కృష్ణ సుమన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మండల వ్యాప్తంగా ఉన్న అయ్యప్ప స్వాములకు సుమారు 500 మందికి భోజన కార్యక్రమం ఏర్పాటుచేశారు. అయ్యప్ప స్వామి దీవెనలు ఉండాలని, ఆ భగవం తుని కృపా కలగాలని అయ్యప్ప స్వాములు విజ్ఞప్తి మేరకు ఈ భోజన కార్యక్రమం నిర్వహించినట్లు గురు స్వాములు ఆనంద స్వామి వేణుగోపాల్ స్వామి గాజుల చంద్ర స్వాములు ముం దుండి ఈ కార్యక్ర మాన్ని కొనసాగిం చినట్లు పేర్కొన్నారు. ఉదయం నుండి అయ్యప్ప స్వామి చిత్ర పటాలను ట్రాక్టర్ పైన ఉంచి ఊరేగింపు నిర్వహించారు. కేరళ నుంచి నృత్య కళాకా రులు డ్రమ్కు వాయి ద్యకారులు ప్రత్యేకం గా పిలిపించి వారి చేత వైయస్సార్ సర్కిల్ నుండి బీసీ హాస్టల్ వరకు అయ్యప్ప స్వాములు గ్రామో త్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన టీడీ కృష్ణ సుమన్ రెడ్డి , సోదరులు రఘు నాథ్ రెడ్డి, కేశవరెడ్డి లకు అయ్యప్ప స్వాములు ప్రత్యేకంగా ధన్యవా దములు తెలియ జేశారు. పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు గ్రామోత్సవ కార్యక్ర మాలు పాల్గొని గ్రామ స్తులు అయ్యప్ప స్వామి చిత్రపటాలు ఇంటి ముందుకు వచ్చినప్పుడు కాయ కర్పూరం సమర్పించి పెద్ద ఎత్తున కానుకలు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల అయ్యప్ప భక్తులు, గ్రామస్తులు ఉన్నారు.



# నారా లోకేష్‌ను చూసి భయపడుతున్న వైసీపీ

- వైసీపీని ప్రజలకు ఇంటికి పంపడం ఖాయం – తెదేపా ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్

**కదిరి, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగలం పాదయాత్ర విజయవంతంగా పూర్తి అయిందని, పాదయాత్రను విజయవంతం చేసిన ప్రజలకు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు, అలాగే కదిరి నియోజక వర్గంలో పెద్ద ఎత్తున విజయవంతం చేసిన ప్రజలకు కదిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు. శనివారం పట్టణంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యువగళం పాదయాత్ర ను చేపట్టిన సమయంలో నారా లోకేష్ పట్ల ఇష్టానుసారంగా మాట్లాడారని విమర్శించారు. యాత్ర కొనసాగుతుంటే, ప్రజల మధ్యనే ఉంటూ వారి గొంతుకై నిరసన



గళం విన్పించారని, యువనేత నారా లోకేష్ నేడు భావి తరాలకు భవిష్యత్తు నాయకుడిగా పరిపక్వత సాధించారని కొనియాడారు. ఇప్పటికే ప్రజలంతా వైసీపీని ఇంటికి పంపేందుకు సిద్ధమయ్యారన్నారు. యువనేత పాదయాత్ర సమయంలో మైక్, ప్రచార రథం లాగేసిన ముక్కవోని ధైర్యంతో లోకేష్ నడిచారన్నారు. యువగళం ముగింపు సమయంలో అధికార పార్టీ నాయకులు, వారికి తొత్తులుగా వ్యవహరించిన కొందరు అధికారులు దురుద్దేశ్యంతో 41 సీఆర్‌పీసీ ఉల్లంఘించారని మళ్లీ పిటిషన్ వేశారన్నారు. యువగళం పాదయాత్ర మొదలైనప్పటి నుండి వైసీపీ వణుకు మొదలైందని, ఎవరెన్ని ఇబ్బందులు ఎదురైన యువనేత మరింత బలపడి అంచెలంచెలుగా ఎదిరిగారన్నారు. సమావేశంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు.

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నేరం : ఆర్డీవో

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** రెవెన్యూ డివిజనల్ అధికారి అధ్యక్షతన పిసిపి ఎన్డిటి ఆక్ట్ .అమలుపై డివిజనల్ స్థాయి కమిటీ మీటింగ్ ఆర్డిఓ ఆఫీస్ అనంతపురం నందు శనివారం జరిగినది. ఈ చట్టం అమలు పై తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఇందులో ముఖ్యంగా జిల్లా పురుషుల మహిళల నిష్పత్తి కన్నా తక్కువగా ఉన్న అన్ని మండలాల్లో పటిష్టమైన ప్రణాళిక మరియు ప్రతినెల సంబంధిత అధికారుల ప్రోగ్రెస్ రిపోర్టు తీసుకుని రివ్యూ చేయాలని ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా టెక్నాలజీని ఉపయోగించి ఎక్కువ ఫలితాలను అలాగే సమాచారాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని బాధ్యులైన అధికారుల నుండి ఫీడ్బ్యాక్ తీసుకొని ఎక్కడెక్కడ ఎక్కువగా సెక్స్ రివ్యూ చేస్తున్నారు. ఆ ప్రాంతాలను గుర్తించి వాటిపై పటిష్టమైన నిఘా ఉంచాలని వీటన్ని పొందుపరిచే ఒక ప్రొఫార్మా ద్వారా ప్రతినెలా రివ్యూ తీసుకోవాలని తెలియజేశారు అలాగే జిల్లా నోడల్ ఆఫీసర్ పిసిపి ఎన్డిటి ఆక్ట్ డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న జిల్లా బాలికల శాతం గురించి పూర్తిగా తెలియజేశారు DECOY ఆపరేషన్స్,



అలాగే గ్రామాలలో మండలాల్లో పీసీ పీఎన్డీటీ యాక్ట్.పై అవగాహన కార్యక్రమాలు గురించి ,ఈ మధ్యకాలంలో పట్టు పడిన స్కానింగ్ మిషన్స్ గురించి , ఆ మిషను గతంలో మూసివేసిన అభి క్లినిక్ డాక్టర్ లక్ష్మీకాంతమ్మదే అనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఎంటి పీ ఆక్ట్ పటిష్టంగా అమలు చేయడానికి అర్హులైన నర్సింగ్ హోమ్ లకు మాత్రమే పర్మిషన్ ఇవ్వడం జరుగుతుందని తద్వారా ఎంటిపీలు తగ్గుముఖం బట్టి ఆడపిల్లల శాతాన్ని పెంచవచ్చు అని కూడా ఈ సందర్భంగా తెలిపారు ఆశ నోడల్ అధికారి ద్వారా ప్రతినెల రివ్యూ చేస్తామని సంబంధిత డిపార్ట్ మెంటు ల ద్వారా సహకారం తీసుకొని ముఖ్యంగా ఐసిడిఎస్ మెప్మా డ్వామా, మహిళా పోలీస్ ద్వారా ప్రతి శుక్రవారం, ప్రతినెల 9 ,10 వ తారీకు నా అవగాహన కార్యక్రమాలను ప్రతిష్టంగా చేస్తామని తెలియజేశారు. అలాగే మెడికల్ కమ్యూనిటీ డైరెక్టర్ సిర్రప్ప మాట్లాడుతూ ఒకరు లేక ఇద్దరు తల్లులకు ప్రత్యేకమైన అవగాహన కార్యక్రమాన్ని కలిగిస్తున్నామని తెలియజేశారు. అలాగే రెడ్స్ సంస్థ బానూజా మాట్లాడుతూ అవగాహన కార్యక్రమాలకు సంబంధించి ప్రతి మండలాల్లో వారి లీడర్లను అవగాహన కార్యక్రమాలకు పంపించి అవగాహన కార్యక్రమాలు విజయవంతం చేయడానికి సహకరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిస్సార్ బేగం గైనకాలజిస్ట్ ,డాక్టర్ రవి చిన్న పిల్లలు విభాగాధిపతి గురు ప్రసాద్ , హెడ్స్ సంస్థ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, ఉమాపతి డెమో, త్యాగరాజు డిప్యూటీ డెమో, డెమో విభాగ సిబ్బంది వేణుగోపాల్ , వెంకటేష్ హెల్త్ ఎడ్యుకేటర్, లీగల్ అడ్వైజర్ ఆషారాణి, కిరణ్ పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
నార్పల, కూడేరు, యల్లనూరు,
విడపనకల్లు, పుట్లూరు

## కమనీయం... రమణీయం శ్రీనెట్టికంటి శోభయాత్ర

గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ : గుంతకల్లు మండల పరిధిలోని వెలసిన సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానం నందు శనివారం ఏకాదశి ఇరుముడి సమర్పణ సందర్భంగా స్వామివారిని అభిషేకాలు నిర్వహించి పూలమాలలతో ప్రత్యేకంగా స్వామివారిని సర్వసుందరంగా అలంకరించి స్వామివారి దర్శనార్థం వచ్చిన భక్తాదులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం ఏకాదశి సందర్భంగా స్వామివారి దర్శనార్థం వచ్చిన భక్తాదులకు ఉత్తరం ద్వారం నుండి లోపలికి వెళ్లే విధంగా ఏర్పాటు చేశారని, దీక్షలు చేపట్టిన స్వాములు ఇరుముడి సమర్పించడానికి నలమూలల నుండి వేలాదిమంది భక్తాదులు నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం చేరుకున్నారు. కసాపురం



గ్రామం వివిధ ప్రాంతాలలో స్వాములు తిమ్మాపురం నుండి ఇరుముడి కట్టుకొని పాదయాత్రగా హనుమాన్ సర్కిల్ నుండి ఉత్సవమూర్తులను కొలవదీర్చిన శోభయాత్రలో పాల్గొన్నారు. గుంతకల్లు పురవీధులో హనుమాన్ హనుమాన్ అంటూ నామంతో శోభయాత్రలో చెక్కభజనలు నృత్యాలు భజంత్రీలు శోభయాత్ర కమనీయంగా రమనీయంగా నెట్టికంటిని శోభయాత్ర ముందుకు సాగుతూ స్వామి వారిని దర్శించుకొని గ్రామ ప్రజలు మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆంజనేయ స్వామి దేవస్థానం ఏర్పాటు చేసిన హెూమంలో స్వాములు పాల్గొని భజనలు చేస్తూ స్వామి వారి ఇరుముడి సమర్పించుకొని ఉదయం స్వామి వారి తీర్థప్రసాదాలు



తీసుకొని దీక్షలు విరమించాలని ఆలయ పూజారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు ఈవో గురు ప్రసాద్, ధర్మకర్త సుగుణ మ్మ, వేద పండితులు, అర్చకులు, ధర్మకర్త మండలి సభ్యులు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, కసాపురం గ్రామ ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే

**కదిరి, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేప ట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై శనివారం కదిరి పట్టణంలో నిర్వహించిన ర్యాలీ లో కదిరి శాసనస భ్యులు డాక్టర్ పివి సిద్ధారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టి న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం డిసెంబర్ 26వ తేదీ నుండి నెలరోజులపాటు నిర్వ హించడం జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఐదు రకాలైనటువంటి క్రీడలను గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహిం చడం జరుగుతుందని. క్రీడల వల్ల మానసిక ఉల్లాసాన్ని, శారీరక రుగ్మతలు తొలగుతా యన్నారు. గ్రామీణ స్థాయి నుండి ప్రతి ఒక్కరూ కూడా కార్యక్ర మంలో పాల్గొని కార్యక్రమం విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీ హరి బాబు, ఎంపీడీవో అంజనప్ప, ఎంఈఓ చెన్న కృష్ణ, వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు కొలిమి జిలాన్ , ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి, నాయకులు పరికి సాధిక్ , కౌన్సిలర్లు కదీప్ షబ్బీర్, సిఏ ఇస్మాయిల్, రాంప్రసాద్, నౌషాద్, అభిమానులు పాల్గొన్నారు.



## ఎస్సై ఉద్యోగం సాధించిన రైతు బిడ్డ

**అగలి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కురు సాంగనపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నాగరాజు కుమార్తె నాగ మంజుల ఇటీవల ఎస్ఐ రాత పరీక్షల్లో ఉద్యోగానికి అర్హత సాధించినట్లు తండ్రి నాగరాజు తెలిపారు.. ఈ సందర్భంగా తండ్రి నాగరాజ్ మాట్లాడుతూ తన కూతురు పట్టుదలతో చదివి ఎస్సైగా ఎన్నిక కావడం నాకు చాలా గర్వ కారణం అని తెలియజేశారు. రాబోవు కాలంలో ఇంకా మంచి మంచి ఐఏఎస్ పరీక్షల్లో రాణించి సత్తా చాటుతుందని తనకు నమ్మకం ఉందని ఈ సందర్భంగా తెలిపారు. ఎస్సై ఉద్యోగం రావడం పట్ల ఆమె కుటుంబీకులు, బంధువులు , అగళి మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



## నేడు ఘనంగా శ్రీకృష్ణదేవరాయల విగ్రహావిష్కరణ..

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలో తేరు కూడలి నందు ఆదివారం శ్రీకృష్ణదేవరాయల విగ్రహావిష్కరణను చేస్తున్నట్లు బుక్కపట్నం బలిజ సోదరులు తెలియజేశారు ఈ కార్యక్రమం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు ఆవిష్కరణ కార్యక్రమం , 11 నుండి 12 గంటలకు వరకు సమావేశ కార్యక్రమాన్ని అనం తరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియ జేశారు ఈ మహోన్నతమైన కార్యక్రమానికి అతిరథ మహారథులు విచ్చేస్తున్నట్లు బుక్కపట్నం బలిజలు , గ్రామ పెద్దలు తెలియజేశారు



# ఘనంగా జరిగిన ముక్కోటి ఏకాదశి వేడుకలు

**- ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రమణ్యం**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగిందని ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం, ఆలయ ఈవో వెంకటేశులు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం తెల్లవారుజామున రెండు గంటల నుండి మధ్యాహ్నం 1:30 వరకు ఉత్తర ద్వార దర్శనం తదుపరి మధ్యాహ్నం రెండున్నర నుండి రాత్రి పది గంటల వరకు దక్షిణ ద్వారామును భక్తాదులకు స్వామివారి దర్శనాన్ని కల్పించడం జరిగిందన్నారు. ఆలయ ప్రాంగణమంతా వివిధ పూలమాలలతో చక్కటి అలంకరణ చేసిన వైనం భక్తాదులను ఎంతగానో ఆకట్టుకుంది. పుష్ప అలంకరణ కొరకు 4,416 రూపాయల నుండి లక్ష రూపాయల వరకు దాతలు ముందుకు రావడం జరిగిందన్నారు. ఉత్తర దక్షిణ ద్వారా ప్రవేశ పుష్పాలంకరణ దాతలుగా రాఘవేంద్ర, రవితేజ- హైదరాబాదు వారు, అంబటి నాగరాజు అంబటి శ్రీధర్లు, వ్యవహరించడం జరిగిందన్నారు. కుండా చౌడయ్య, కుండా శారదమ్మలు 50 వేల రూపాయలు విలువచేసే పట్టు వస్త్రాలను స్వామివారికి సమర్పించడం జరిగిందని తెలిపారు. అర్చకులు కోనేరా చార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్, చక్రధర్లు వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ స్వామివారికి ప్రత్యేక పూజలతో పాటు గుడి ఆవరణములో స్వామివారిని పల్లికి సేవను నిర్వహించారు. తదుపరి దాతలుగా వ్యవహరించిన వారందరినీ కూడా ఆలయ ఈవో, ఆలయ చైర్మన్ ప్రత్యేక పూజలతో పాటు ఘనంగా సత్కరించారు. వేలాదిమంది భక్తాదులు స్వామి వారిని దర్శించుకున్నారు. తెల్లవారుజామున నుండి రాత్రి 11 గంటల వరకు భారీ క్యూ లో భక్తాదులు వీక్షించక తప్పలేదు. అదేవిధంగా ఆలయ ఆవరణములో స్వామివారికి నూతన ఇత్తడి ఉత్సవ వాహనాలు విరాళంగా ఇచ్చిన దాతల యొక్క వాహనాలను ప్రదర్శనగా ఉంచి, ప్రత్యేక పూజలను కొనసాగించారు. డి.ఎస్.పి శ్రీనివాసులు ఆదేశాల మేరకు సీఐ సుబ్రహ్మణ్యం బందోబస్తు నిర్వహించారు. మొత్తం మీద ఈసారి చెన్నకేశవ స్వామి పూల అలంకరణతో అలంకరించిన వైనం భక్తాదులకు దర్శనాన్ని కల్పించడంలో ఆలయ పాలకవర్గం ఎంతో కృషి చేసినందుకు పట్టణ ప్రజలు, భక్తాదులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయతెలంగాణ పాలకమండలి జగ్గా జయలక్ష్మి, సరస సౌందర్యలహరి, గిరిరాజు మహాలక్ష్మి, సత్రశాల సత్యనారాయణ, పొరాళ్ళ పద్మావతి, దాడి తోట సునీత, ఆలయ మేనేజర్ రామశాస్త్రి, సిబ్బంది మల్లికార్జున, హరి, కిష్టప్ప, నాగేంద్ర, పాల్గొన్నారు.

# మాజీ హెచ్ఎం మృతి పట్ల పలువురు సంతాపం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సంజయ్ నగర్ లో గల బిఎస్సార్ మున్సిపల్ బాయ్స్ మాజీ హెచ్ఎం అయిన బి. సత్యనారాయణ మృతి పట్ల పలువురు సంతాపం తెలియజేశారు. మాజీ హెచ్ఎం సత్యనారాయణ శుక్రవారం సాయంత్రం గుండె పోటుతో బాధపడుతూ ఉంటే, కుటుంబ సభ్యుల ద్వారా ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షలు నిర్వహించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు అధికార పూర్వకంగా ప్రకటించారు. తదుపరి మృతి చెందిన సమాచారాన్ని వారి కుటుంబ సభ్యులకు, ఉపాధ్యాయ, హెచ్ఎం వర్గాలకు తెలియజేశారు. మాజీ హెడ్మాస్టర్ అయిన సత్యనారాయణ విధులలో గణిత ఉపాధ్యాయులుగా నిర్వర్తిస్తూ, కొత్తపేటలోని మున్సిపల్ ఎస్పీసీఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో, తదుపరి సంజయ్ నగర్ లోని బిఎస్ఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా ఎనలేని సేవలను కొనసాగించారు. రెండు పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల బోధన అభివృద్ధికి టీచర్ల సహాయ సహకారాలతో ఎంతో మంచి ఫలితాలను సాధించి పట్టణంలో మంచి గుర్తింపును తెచ్చారు. బిఎస్సార్ బాలుర ఉన్నత పాఠశాలకు ఆర్డిటి ద్వారా రెండు అంతస్తుల భవనానికి కమిటీ సహాయ సహకారాలతో విశేషాలు అందరి మన్ననలు పొందారు. 2008లో పదవి విరమణ పొంది వివిధ సేవా కార్యక్రమాలను కూడా చేపట్టడం జరిగింది. ఏపీటీఎఫ్ సంఘములో గౌరవ అధ్యక్షులుగా, సభ్యులుగా సేవలు కొనసాగించి సమస్యల పరిష్కారంలో సలహా విషయాలలో కీలక పాత్ర వహించారు. గణిత ఉపాధ్యాయులుగా కొన్ని వందలాదిమంది విద్యార్థినీ విద్యార్థులకు తనదైన శైలిలో బోధన చేస్తూ ఎంతోమంది విద్యార్థులకు ఉన్నత స్థాయిని కల్పించడం జరిగింది. గత కొన్ని సంవత్సరాలుగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనంలో కూడా వారు పాల్గొని వారి యొక్క అమూల్యమైన సలహాలను కూడా ఇవ్వడం, పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించడం లాంటి కార్యక్రమాలు పదుల సంఖ్యలో జరిగాయి. సత్యనారాయణ మృతి పట్ల ఉపాధ్యాయ సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, అధికారులు, అనధికారులు, పట్టణ ప్రజలు, పూర్వ విద్యార్థులు, రిటైర్డ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఎంఈఓ, డీఈవో కార్యాలయ సిబ్బంది, అభిమాన శిష్య బృందం తమ సంతాపాన్ని తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని కూడా వారు కోరారు.

## పెన్నహోబిలంలో
# పోటెత్తిన భక్తజనం





**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వైకుంఠ ద్వార దర్శనానికి భక్తులు పోటెత్తారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామి దర్శనార్థం భక్తులకు ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాచార్యుల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. శనివారం వేకువ జామునే ఆలయ అర్చకులు మయూరం బాలాజీ చార్యులు నిత్య కైంకర్యాల అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి వారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలు , సుగంధ పుష్పాలతో అలంకరించి ఉత్తర ద్వారం వద్ద భక్తుల దర్శనార్థం కొలువు తీర్చారు. నరసింహ స్వామిని దర్శించుకునేందుకు ఉదయము నుంచే భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఉత్తర ద్వారా దర్శనం అనంతరం భక్తులు స్వామివారి మూలమూర్తిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. తదుపరి దిగువున వెలసిన ఉద్భవలక్ష్మి అమ్మవారిని దర్శించుకొన్న భక్తాదులు అమ్మవారి ఆశీర్వచనం అందుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పెన్నోబిలం ఆలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ యం అశోక్ కుమార్ అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.ముక్కోటి ఏకాదశి విశిష్టత : సూర్యుడు ఉత్తరాయానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశి నే వైకుంఠ ఏకాదశి, ముక్కోటి ఏకాదశిగా పిలుస్తారు. సూర్యుడు ధనుష్యరాశిలో ప్రవేశించిన అనంతరం మకర సంక్రమణం వరకు జరిగే సమయం మధ్య ముక్కోటి ఏకాదశి వస్తుంది. ఈ రోజున వైకుంఠ వాకిళ్లు తెరుచుకొని ఉంటాయని, ఈ ఏకాదశి దినాన వైష్ణవ ఆలయాల్లో గల ఉత్తర ద్వారం ద్వారా భక్తులు భగవంతున్ని దర్శించుకుంటే వారికి సర్వ శుభాలు జరుగుతాయని పూర్వీకుల విశ్వాసం. శనివారం మహావిష్ణువు గరుడ వాహనరుడుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తాడని పురాణాలు చెబుతున్నాయి. ముక్కోటి ఏకాదశి రోజు స్వామిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకుని ఉపవాసం ఆచరిస్తే స్వర్గం ప్రాప్తిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

# వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి పల్లకీ సేవ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకీ సేవ మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే నరసింహ స్వామివారికి విశిష్ట పూజలు జరిపారు. స్వామి మూలవిరాట్ కు పంచామృతాభిషేకం, విశిష్ట అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి వారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి పల్లకిపై కొలువు తీర్చారు. సతీ సమేత శ్రీవారికి ప్రత్యేక పూజలు జరిపి భాజా భజంత్రీలు నడుము ఆలయము చుట్టూ ప్రదక్షిణలు జరిపారు. నరసింహ స్వామికి ప్రాకారోత్సవం నిర్వహించి తదుపరి సతీ సమేత స్వామి వారి ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖమండపం వద్ద కొలువు తీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్త జనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర సమస్త భక్తులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహారం కిట్లు పంపిణీ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** క్షయ వ్యాధిగ్రస్తులు వైద్యుల సూచన మేరకు క్రమం తప్పకుండా మందులు వాడాలని వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ వెంకటేష్ నాయక్ వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి 14 మంది క్షయ వ్యాధి గ్రస్తులకు పోషకాహార కిట్లను అందజేశారు. పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో తమ వంతు కార్పొరేట్ సామాజిక బాధ్యత లో భాగంగా వారు రాగి పిండి, కంది బేడలు, వేరుశనగ విత్తనాలు, వంట నూనె తో కూడిన కిట్లను క్షయ వ్యాధిగ్రస్తులకు సమకూర్చినట్లు హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ ఎం డి షఫీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి బాధితులు మంచి పోషకాహారం తీసుకోవాలని, మద్యపానం, ధూమపానం లాంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని, కారం, మసాలా తో కూడిన వంటలకు దూరంగా ఉంటే మంచిదని, క్రమం తప్పకుండా మందులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, ఎస్ టి ఎల్ ఎస్ కుల్లాయమ్మ, సూపర్వైజర్ శేఖర్, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి

**-సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నాగేంద్ర కుమార్**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మెలో పాల్గొన్న అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తన మొండి వైఖరిని విడాలని, ప్రతిపక్ష నేతగా వైయస్ జగన్ వారికి ఇచ్చిన హామీ మేరకు వేతనాన్ని పెంచాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్ డిమాండ్ చేశారు. ఉరవకొండలో స్థానిక రిజిస్టార్ కార్యాలయం వద్ద సిఐటియు ఏపీ అంగన్వాడి వర్కర్, హెల్పర్స్ యూనియన్ చేపట్టిన సమ్మె శనివారంతో 12వ రోజుకు చేరింది. సిఐటియు నాయకులు నాగేంద్ర కుమార్ అంగన్వాడీల సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తన మొండి వైఖరి విడనాడి అంగన్వాడి ప్రతినిధులను చర్చలకు ఆహ్వానించి వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు. శిశు మరణాలు తగ్గించడానికి, పోషకాహారాన్ని అందించడానికి, చిన్నారుల సమగ్ర అభివృద్ధి పథకానికి ( ఐసిడిఎస్ ) తమ వంతు సేవలు అందిస్తున్నట్లు గుర్తు చేశారు. ఈ పథకాన్ని మరింత బలోపేతం చేస్తామని ప్రకటించిన కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పథకానికి తగిన నిధులు కేటాయించకుండా ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పడం దారుణమని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పోషకాహారం సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. అంగన్వాడీ కేంద్రాలకు ఎక్కువ కాలం నిల్వ ఉంచిన పాల ప్యాకెట్లను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. నిత్యావసరాలు ధరలు విపరీతంగా పెరిగిపోతున్నా కార్యకర్తలు తమ స్వంత ఖర్చులతో కేంద్రాలను నెట్టుకొస్తున్నారని చెప్పారు. అంగన్వాడీలు, ఆయాల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేదంటే రాబోయే ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వానికి వారి నుంచి వ్యతిరేకత తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జ్ఞానమూర్తి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధార్థ, యూనియన్ అధ్యక్షురాలు ధనలక్ష్మి, జ్యోతి, సెక్టార్ లీడర్ రంగమ్మ, వరలక్ష్మి, శ్వేత, జయమ్మ, తులసి భాయ్, నాగలక్ష్మి, సావిత్రి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల వారిని ఆదుకుంటాం

**- జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని అన్ని వర్గాల వారిని జనసేన– తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తప్పక ఆదుకొని, అభివృద్ధి బాటలో నడిపిస్తామని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ, వైయస్సార్ కాలనీ, తదితర కాలనీలలో "సేవ్ ధర్మవరం" అనే కార్యక్రమంలో వారు పర్యటించారు. ఇంటింటా తిరుగుతూ కాలనీ ప్రజల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీ ప్రజల సమస్యలను తెలుసుకొని, అధికారంలోకి వచ్చాక చేనేతలను, చిరు వ్యాపారస్తులను, మైనారిటీ సోదరులు సోదరులను ఆదుకొని, అన్ని వర్గాల వారికి సమయాయం చేసే విధంగా తప్పక కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆ కాలనీ ప్రజలు మాకు రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ అసలు బాగాలేదని వాపోయారు. అనంతరం చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పట్టణ ప్రజల సమస్యలన్నీ తప్పక తీరుస్తారని తెలుపుతూ, ధర్మవరంలో రౌడీ రాజ్యాన్ని పోగొట్టి, ఈ వైసిపి పాలనకు అంతమందించేందుకు ధర్మవరం ప్రజలంతా సహకరించి, రాబోయే ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం పార్టీని గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త శ్రీనివాసులు, ధర్మవరం రూరల్ మండల కన్వీనర్ నాగ సుధాకర్ రెడ్డి, పట్టణ నాయకులు అడ్డగిరి శ్యామ్, కార్యనిర్వాహన కమిటీ సభ్యులు జీవీ, ప్యాదిండి వెంకటేష్, రాజ్ ప్రకాష్, చిలకం సుధాకర్, కుమార్ స్వామి, ప్రతాప్, టిడిపి నాయకులు సుగుణ, ఆంజనేయులు, రామచంద్ర, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# పేదలందరికి ఇల్లు, ఉపాధి బకాయి బిల్లులు చెల్లించాలి

**-ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పేదలందరికీ ఇళ్లు, ఉపాధి బకాయి బిల్లులు చెల్లంచి, తక్షణం పనులు కల్పించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాలసముద్రం గ్రామ సచివాలయం నందు ఇళ్ళ స్థలాల సాధన పోరాట కమిటీ అధ్యక్షులు అశ్విని అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగరాణి హాజరై మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ఇళ్లు లేని నిరుపేదలు దాదాపు 360మంది రెండు నెలల క్రితం దరఖాస్తు చేసుకున్నారు. అర్హులుగా గుర్తించి ఇంటి పట్టాలు ఇవ్వడంలో అధికారులు కాలయాపన చేస్తున్నారు. దరఖాస్తుల విచారణలో విఆర్వో రాజకీయ ప్రమేయంతో పేదల మీద వివక్ష చూపించి కావాలనే మోసం చేస్తున్నారు. అధికారుల వైఖరిని నిరసిస్తూ దరఖాస్తు చేసుకున్న పేదలందరూ సర్వే నంబర్ 125 నందు గుడిసెలు వేసుకుని నివాసం ఉన్నారు. వీరికి తక్షణం కరెంట్, నీళ్లు వసతులు కల్పించి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వము 5 సంవత్సరాల కాలంలో పేదవాడికి ఒక్క ఇళ్లు ఇవ్వలేదని ప్రశ్నించారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని విఆర్వోకు ఇవ్వడం జరిగింది. అనంతరం విఆర్వో మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది ట్రైనింగ్ లో ఉండడం వల్ల జాప్యం జరిగిందని, మంగళవారం, బుధవారం రోజుల్లో పూర్తి చేసి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరము సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ ఇప్పటికే అనేక మార్లు హామీలు ఇచ్చి న్యాయం చేయలేదని, పదే పదే మోసం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైన చెప్పిన హామీ మేరకు న్యాయం చేయక పోతే 01. 01.2024 సోమవారం రోజు సచివాలయం ముట్టడి చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య, ఉపాధ్యక్షులు వెంకటేష్, సీపీఎం కమిటీ సభ్యులు వెంకటేష్, ఇండ్ల స్థలాల పోరాట కమిటీ కార్యదర్శి వజీర్, సభ్యులు అంజలి, షాతాజ్, అచ్చమ్మ, వెంకటలక్ష్మి, ప్యారీమ, అశ్వర్తమ్మ, లక్ష్మీదేవి, లోకేష్, స్వప్న, నారాయణ, ఓంకార్, లక్ష్మి నారాయణ, నంజుండ, వెంకట రాముడు, లక్ష్మి నరసమ్మ, నారాయణమ్మ లతో పాటు 200 మంది మహిళలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం చర్చల పేరుతో కాలయాపన వద్దు

**- అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు గోవిందమ్మ**



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** 12వ రోజు అంగన్వాడీ వర్కర్ల సమ్మెలో భాగంగా డి హిరేహాల్ మండల కేంద్రంలో సమ్మెను యధావిధిగా కొనసాగించారు. ఈ సందర్భంగా రాయదుర్గం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు గోవిందమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం నిరంకుశ మొండి వైఖరి విడానాడి చర్చలకు ఆహ్వానించి అంగన్వాడి వర్కర్ల సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో మాతృ మరణాలు, శిశు మరణాలు తగ్గించడానికి, పోషకాహారాన్ని అందిం చటానికి పిల్లల సమగ్ర అభివృద్ధి పథకం (ఐసిడిఎస్) ద్వారా అంగన్వాడి వర్కర్లు మంచి సేవలను అందిస్తున్నారని గుర్తుచేశారు. ఈపథకాన్ని మరింత బలోపేతం చేస్తామని ప్రకటించిన కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దానికి తగిన నిధులు కేటాయించకుండా ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పేందుకు ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. ధరలు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచకపోవడం బాధాకరమని ఆవేదనను వ్యక్తం చేశారు. గత 11 రోజుల నుండి అంగన్వాడి వర్కర్లు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్నప్పటికీ ముఖ్యమంత్రి స్పందించకుండా మహిళా కార్మికుల పట్ల తమ ప్రభుత్వానికి ఏం అరకు చిత్తశుద్ధి ఉందో నిరూపించారని తెలిపారు. అంగన్వాడి వర్కర్ల సమస్యలను పరిష్కారం చేయడానికి ప్రభుత్వం చొరవ చూపుకుండా కొంతమంది నయవంచకులను అడ్డుపెట్టుకుని అంగన్వాడి వర్కర్లు చేస్తున్నటువంటి సమ్మె పట్ల అసత్య ప్రచారం చేయడం మానుకోవాలని హెచ్చరించారు. ముఖ్యంగా నిరంతరం మహిళా వ్యతిరేకిగా ఉన్నటువంటి వ్యక్తి రాంగోపాల్ వర్మ అంగన్వాడి మహిళలను కించపరిచే విధంగా మాట్లాడడం తీవ్ర అభ్యంతరకం అన్నారు. ఆహార కమిటీ చైర్మన్ విజయ ప్రతాపరెడ్డి చాలా వ్యంగ్యంగా మాట్లాడడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. చట్టం ప్రకారం కనీస వేతనం అడుగుతుంటే వారికి ఇప్పటికే ఎక్కువ వేతనం ఇస్తున్నామని చెప్పడం తీవ్ర అభ్యంతరం అన్నారు. నీకెందుకు లక్ష రూపాయలు జీతం అని విజయ ప్రతాపరెడ్డిని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ స్పందించి తక్షణమే అంగన్వాడి వర్కర్ల సమస్యల పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఈ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రూపా, అనురాధ , సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎన్ లోకేష్, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం మల్లికార్జున, మండల అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి మండల పూజకు ఆర్థిక సాయం అందజేసిన వైసిపి నాయకులు గోపాల్‌రెడ్డి



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ మండలం రాంపురం పంచాయతీ మరవపల్లి గ్రామంలో ఈ నెల 25వ తేదిన ఆదివారం అయ్యప్ప స్వామి మండల పూజా కార్యక్రమమును నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, గ్రామంలో అయ్యప్ప స్వాములు 50 మంది వరకు మాలధారణలు ధరించారని గురుస్వామి తెలియజేశారు. గత ఎనిమిది సంవత్సరాల నుంచి అయ్యప్ప మండల పూజా కార్యక్రమంకు తన వంతు సహాయ సహకారాలను వైఎస్సార్సీపీ నాయకలు గోపాల్ రెడ్డి అందిస్తున్నారు. ఈ సంవత్సరం కూడా అయ్యప్ప మండల పూజా కార్యక్రమానికి రూ.5116లను గురు స్వామి బి. గోవిందప్ప స్వామి మరియు అయ్యప్ప స్వామి బృందం అందజేశారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో క్రిస్మస్ సంబరాలు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నగరంలోని కోర్టు రోడ్డు లోని శ్రీ చైతన్య పాఠశాలలో క్రిస్మస్ వేడుకలను ఏజీఎం సుబ్బారెడ్డి శనివారం ప్రారంభించారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మంది జరుపుకునే మతపరమైన సాంస్కృతిక పండుగ క్రిస్మస్ అని తెలిపారు. పశువుల పాకలో పుట్టిన ఏసుక్రీస్తు లోక రక్షకుడు అయినాడు ఏసుక్రీస్తు బోధనలు విశ్వ మానవ సహోదరత్వానికి దోహదం చేస్తాయన్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో పిల్లల క్రీస్తు వేషధారణలు శాంతా క్లాస్ విచ్చేసిన అతిథులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబసుం, వైస్ ప్రిన్సిపల్ బాలకృష్ణ ,కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ప్రైమరీ కోఆర్డినేటర్ పూజ, ఏవో గోపాల్ ,డీన్లు అప్పలనాయుడు, సిరాజుద్దీన్ , మహేష్, ప్రైమ్ ప్రైమరీ ప్రీ ప్రైమరీ ఇన్చార్జులు నీరజ ,భారతి తేజస్విని, అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# ప్రాణాలు పోయినా, మా స్థలాలను కాపాడుకుంటాం

**- ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నాలో ఎమ్మార్పీఎస్ నాయకులు**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వం మాకు కేటాయించిన ఇళ్ల స్థలాలు.... మాకు దక్కేంత వరకు ఎంతవరకైనా పోరాడుతామని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బీసీఆర్ దాస్, కెబి మధు మాదిగ తదితరులు హెచ్చరించారు. అనంతపురము రూరల్ మండలం కురుగుంట సర్వే నెం. 41-1, 41-3, 41-3బిలో దళితులకు 2010 కేటాయించిన ఇళ్ల స్థలాల విషయంపై ఎమ్మార్పీఎస్ నాయకుల చేపడుతున్న రిలే నిరహార దీక్షలు శనివారం 8వ రోజు కొనసాగాయి. అనంతరం ఆర్డీవో కార్యాలయం వద్ద ఇళ్ల పట్టాలు పొందిన ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీఆర్ దాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలకు ఇచ్చిన ఇళ్ల పట్టాలను సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేసి ఇవ్వాలన్నారు. దళితుల కేటాయించిన స్థలంలో బండ్లు నాటిన సుమారు రెండు లక్షల ముప్పై ఐదువేలు విలువ చేసే ఇంటి సామాగ్రిని ధ్వంసం చేసి నష్టపర్చిన మాదన్న ,అర్జునప్ప ,లింగామయ్య, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కొమ్ముకాస్తున్న సీఐ రామకృష్ణరెడ్డి, సర్వేయర్ ప్రతాప్‌రెడ్డిలను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అఖిల పక్ష కమిటితో కలసి నగరబంద్ చేపడతామని, ఆ తరువాత జిల్లాకు మందకృష్ణ మాదిగను పిలిపించి జిల్లా బంద్‌కు నిర్వహిస్తామన్నారు. ఆ తర్వాత సీఎంవో కార్యాలయం ఎస్సీ,ఎస్టీ అఖిల పక్ష కమిటితో ధర్నా నిర్వహిస్తామని, ఆ తర్వాత ఎస్సీ,ఎస్టీ కమిటి దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. అనంతరం ఆర్డీవో గ్రంధి వెంకటేష్‌కు వినతిపత్రం అందచేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సూరి, మధు, గంగాధర్, ఆది, కదిరిప్ప, మల్లారాయుడు, కుమార్, ఓబుళపతి, లక్షన్న, కుళ్లాయప్ప, కుమారి,పెద్దరాజు, నరసింహులు, దబ్బులు శ్రీరాములు, తిప్పన్న పెద్దలయ్య, కంభగిరి, భూదేప్ప, శివ వీడియో, శివయ్య, పీడీ, రామాంజి, రామకృష్ణ, రెడ్డప్ప, తదితరులు పాల్గొన్నారు.


మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న సీఐ తిమ్మయ్య, ఎంపీడీవో అమృత్ రాజ్

## క్రిస్మస్ కానుకగా వృద్ధ మహిళలకు చీరల పంపిణీ

ఉరవకొండ, మేజర్ న్యూస్ : తాను నిత్యం కూలి పనులకు వెళ్తూ, మాల మహానాడు ఆధ్వర్యంలో తన వంతు పేద ప్రజలకు సాయం అందిస్తూ సామాజిక సేవకు తన వంతు కృషి చేస్తున్న మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు మొలక బాల రామాంజనేయులు అభినందనీయులని ఉరవకొండ అర్బన్ సీఐ తిమ్మయ్య, ఎంపీడీవో అమృతరాజ్, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి కల్లమడి పుష్పాంజలి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎం. రాజు, మరో స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డి. వన్నూర్ సాబ్ కొనియాడారు. శనివారం స్థానిక పాత బస్టాండ్ వద్ద క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మాల మహానాడు ఆధ్వర్యంలో పేద వృద్ధ మహిళలకు ఉచితంగా చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అర్బన్ సీఐ తిమ్మయ్య, ఎంపీడీవో అమృతరాజ్, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి కల్లమడి పుష్పాంజలి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎం. రాజు, డి. వన్నూర్ సాబ్ చేతుల మీదుగా 500మంది వృద్ధ మహిళలకు ఉచితంగా చీరలను పంపిణీ చేశారు. ప్రతి ఏటా మాల మహానాడు ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా చీరల పంపిణీ కార్యక్రమాన్ని బాల రామాంజనేయులు చేపట్టడం హర్షణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

## తేరుకు నూతన రేకుల షెడ్డు ఏర్పాటు



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలోని తేరు కూడలి నందు శనివారం తేరుకు సంబంధించి ఇనుప షెడ్డు ను బుక్కపట్నం వాస్తవ్యులు అంచే సోదరులైన కాయగూరల చంద్ర, మురళి, శ్రీనివాసులు ముగ్గురు అన్నదమ్ముల ఆధ్వర్యంలో 3 లక్షల రూపాయలు వెచ్చించి నూతన ఇనుప రేకుల షెడ్డు నిర్మించి వర్షాభావం కారణంగా రథానికి సంరక్షణగా ఇనుప షెడ్డును నెలకొల్పారు షెడ్ నిర్మించిన దాతలు కు అయిన అంచ సోదరులను గ్రామ పెద్దలు మరియు భక్తాదులు అంగరంగ వైభవంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో బుక్కపట్నం గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అభినందనలు తెలియజేశారు

## ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని ఆకుల రాఘవేంద్ర నివాసంలో అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాన్ని శనివారం ఉదయం 11 గంటలకు శబరిమల మున్ మేల్ శాంతి బ్రహ్మశ్రీ శ్రీ దామోదరన్ పొట్టే స్వామి వారి అమృత హస్తములతో అత్యంత వైభవంగా నిర్వహించారు. శబరిమల మున్ మేల్ శాంతినీ పూర్ణకుంభముతో ఆహ్వానం చేసి మహా పడిపూజ నిర్వాహించారు. అనంతరం మహా మంగళారతి అనంతరం తీర్థప్రసాదాలు భిక్షను అయ్యప్ప స్వామికి ఏర్పాటు చేశారు. దామోదరం పుట్టి స్వామిని శాలువాతో సన్మానం చేశారు. పడి పూజ కార్యక్రమం లో రంగాచారి గురు స్వామి ఆధ్వర్యంలో బజన జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల రాఘవేంద్ర స్వామి,రాజా రమేష్ స్వామి , కేశవరెడ్డి స్వామీ , సాయి నారాయణ స్వామీ,లక్ష్మీనారాయణ స్వామీ , కాటమయ్య స్వామి, మణికంఠ అయ్యప్ప స్వామి,శివ స్వాములు, భవాని అన్ని మాలా ధారణ స్వాములు తదితరులు పాల్గొన్నారు.



# 26 నుంచి నిరవధిక సమ్మె బాటలో మున్సిపల్ కార్మికులు



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : మున్సిపల్ కార్మికులు ఈనెల 26 నుంచి నిరవధిక సమ్మె చేయనున్నారని మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ,సిఐటియు పట్టణ కార్యదర్శి పైపల్లి గంగాధర్ ప్రకటించారు. శనివారం నిరవధిక సమ్మెలో భాగం గా పట్టణంలో సమ్మె సన్నాహక బైకు ర్యాలీని గణేష్ సర్కిల్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు, భూగర్భ డ్రైనేజీ కార్మికులు, పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. కనీస వేతనాలు 26000 అమలు చేయాలని ప్రకటించిందన్నారు. ఆ మేరకు కనీస వేతనాలు అమలు, పెండింగ్ లో ఉన్న పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పనిచేస్తూ మృతి చెందిన కార్మిక కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, కార్మికులకు అవసరమైన పనిముట్లు ఇవ్వాలని,కార్మికుల సంఖ్య పెంచాలని, ఇంజనీరింగ్ కార్మికులకు హెల్త్ అలవెన్సులు ఇవ్వడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ కార్మికులకు వర్తింపచేయాలని కోరారు. ఈనెల 26 లోపు సమస్యలు పరిష్కరించకుంటే నిర్వాదిక సమ్మె తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రవాణా రంగం జిల్లా అధ్యక్షులు పెదపల్లి బాబావలి, పారిశుధ్య కార్మికుల యూనియన్ నాయకులు నాగార్జున, పెద్దన్న, గోవిందు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో ఆడుదాం ఆంధ్రా : ఎంపిడిఓ



నల్లచెరువు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన అడుదాం ఆంధ్రా కార్య క్రమం పండుగ వాతా వరణంలో ఈనెల 26 నుండి ప్రారంభం కాను న్నదని ఎంపిడిఓ శకుంతల తెలిపారు. శనివారం పంచాయతీ కార్యదర్శి వసుంధర ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఇందు లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల విద్యార్థినీ విద్యార్థులుతో పాఠ శాల నుండి బస్టాండ్ కూడలి వరకు ప్లాక్కు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించి. మానవ హారంగా ఏర్పడి ఆడుదాం ఆంధ్రాని నాదాలు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిడిఓ శకుంతల, కన్వీనర్ హైదర్ వలీ పాల్గొన్నా రు. ఎంపిడిఓ మాట్లా డుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గ్రామీణ స్థాయిలోని క్రీడాప్ర తిభను వెలికితీ యడానికి మంచి ఉద్దే శంతో ప్రవేశ పెట్టారనీ ప్రతి సచివాలయం పరిధిలో ఈ నెల 26నుం డి పలురకాల క్రీడలు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. దాదాపు 1500 మంది పాల్గొంటున్నారని, ఎంతో ఉల్లాసంగా పండుగ వాతావరణంలో జరిగే క్రీడా పోటీలును ప్రతి ఒక్క రూ పాల్గొనీ విజయ వంతం చేయాలని కోరారు. కార్య దర్శి వసుంధర మాట్లా డుతూ ఎన్నుడు లేని విధంగా ప్రతి గ్రామీణ స్థాయిలో ప్రభుత్వ క్రీడా పోటీలు నిర్వ హించడం అనేది ఆ నం దాయకం అన్నా రు. కన్వీనర్ హైదార్ వలీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నిరంతరం ప్రజలు సంక్షేమం కోసం పరిత పిస్తున్నారని, క్రీడలను సైతం ప్రోత్సహిస్తున్న ఘనత జగనన్నదని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని తెలిపారు. కార్యక్ర మంలో ఉపాధ్యా యులు శ్రీనాథ్ రెడ్డి. పిడి షఫీ, సుభహాన్, ఈవో రామకృష్ణ, శ్రీనివాసులు, శ్రీనివా సులు, కార్యదర్శులు రమణప్పనాయుడు, ఆనంద్, సచివలయ సిబ్బంది నాగమని, మధు, సాజద్, ఫయాజ్, విష్ణు, వాలంటీర్లు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## రామన్ స్కూల్ ఆధ్వర్యంలో పిల్లలకు విహారయాత్ర

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రామన్ స్కూల్ ఆధ్వర్యంలో శనివారం చిన్నారులను నగరంలోని పార్క్ కు విహార యాత్ర కోసం తీసుకెళ్లారు. ఈ సందర్భంగా స్కూల్ కరెస్పాండెంట్ రామన్ మాస్టారు మాట్లాడుతూ



పిల్లలకు కేవలం విద్య మాత్రమే సరిపోదనీ వారికి సూర్యరశ్మి, స్వేచ్ఛ మరియు ఆట సమయం ఉండాలనీ మా విద్యార్థులకు నగరంలోని నెహ్రూ పార్క్ విహారయాత్ర కు తీసుకెళ్లామన్నారు. పిల్లలు రిఫ్రెష్ మరియు వినోదం పొందారన్నారు. అధ్యాపకులు పిల్లల్లో చెట్లు తదితర అంశాలపై అవగాహన కల్పించారు . అనంతరం పిల్లలు గేమ్‌లు, ఆటలతో సరదాగ రోజంతా రుచికరమైన స్నాక్స్, ఆహారాన్ని భుజించారు. పిల్లలు తమ ఉపాధ్యాయులతో కలిసి రకరకాల ఆటలు ఆడుకుంటూ అద్భుత మైన రోజు గడిపారన్నారు. ఈ కార్యక్రమంలో రామన్ స్కూల్ అధ్యాపకులు నస్రత్, తిరుమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాల్లో పాల్గొన్న సినీ దర్శకులు

రోళ్ల, మేజర్ న్యూస్ : మడకశిర మండలం కల్లుమరి గ్రామం లోని వెలసిన వీరాక్యాతమ్మ దేవాలయం లో జరిగిన జడ్జి కుమారుని వివాహానికి అదేవిదంగా మడకశిర లో రమేష్ నూతనంగా నిర్మించిన గృహప్రవేశానికి సినీ దర్శకులు మడకశిర ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నా వైస్సార్సీపీ నాయకులు ధనరాజు, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి,వైస్సార్సీపీ నాయకులు కల్లుమర్రి శ్రీరాములు తదితరులు పాల్గొని వదువరులకు పాలు పోసి అక్షింతలతో ఆశీర్వాదించారు.



## అంగన్‌వాడీల రిలే దీక్షలు

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాల యంలో రిలే దీక్షలు అంగన్‌వాడీలు, కార్మికు లు, సిఐటియు అధ్వర్యం



లో ప్రారంభించారు. ఈ సంధర్భంగా అంగాన్ వాడి వార్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు శోభరాణి మాట్లాడుతూ గత 12 రోజులుగా సమ్మె చెస్తున్నా అంగాన్ వాడీ లకు పట్ల నిర్లక్ష్యం విడి మా కోర్కెలు తిర్చాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, తెలంగాణ కన్న అదనంగా వేతనం ఇస్తామాని ముఖ్య మంత్రి హామీ ఇచ్చారని, తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఫిరంగి ప్రవీణ్ కుమార్, రాయల చందు, పద్మావతి, జయమ్మ, వనజ, సునిత, ఈశ్వరమ్మ, శారద పుణ్యవతి, తోలసి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలి – టిడిపి ఇంచార్జ్ కందికుంట

గాండ్లపెంట, మేజర్ న్యూస్ : గత 11 రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్క రించాలని డిమాండ్ చేస్తూ సమ్మెబాట పట్టారు. గాండ్లపెంట మండల కేంద్రంలో అంగన్వాడి కార్యకర్తలు చేపడుతున్న నిరసన కార్యక్రమానికి కదిరి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కందికుంట వెంకటప్రసాద్ మద్దతు పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యకర్తలకు మా మద్దతు ఎప్పుడు ఉంటుందని తెలియ జేశారు. అంగన్వాడీ కార్యకర్తలతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# శ్రీ చైతన్య పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు

## – ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సుబ్బారెడ్డి



**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** అనంతపురం ఆర్టీసీ బస్టాండ్ సమీపము నందు గల శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రిన్సిపల్ పర్వీన్ మేడం అధ్యక్షతన క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. దీనికి ముఖ్య అతిథిగా ఏజీఎం సుబ్బారెడ్డి హాజర య్యారు. ఈ కార్యక్రమంలో పిల్లల వేషధారణలు, నాటికలు, నృత్యాలు, పాఠశాల అలంకరించిన తీరు పిల్లల తల్లిదండ్రులకు వచ్చిన వారికి కన్నుల విందు చేశాయి. ఈ కార్యక్రమాన్ని ఆద్యాంతం వీక్షించిన సుబ్బారెడ్డి పర్వీన్ మేడం పిల్లలకు అభినందనలు తెలియజేశారు. పాఠశాల అధ్యాపకులకు అక్కడున్న వారికి శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ చంద్రమోహన్, ప్రైమరీ ఇంచార్జ్ మాధవి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి కోమలి, సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జిల్లా మహాసభలకు తరలిన రైతు సంఘం, సిపిఐ శ్రేణులు



తనకల్లు, మేజర్ న్యూస్ : సత్యసాయి జిల్లా రైతు సంఘం 2వ మహాసభలకు శనివారం సిపిఐ రైతు సంఘం నాయ కులు బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కువ శాతం ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుల్లో పేద మధ్య తరగతి కౌలు రైతులే ఉన్నారని వీటన్నిటికీ పరిష్కార మార్గం చూపే స్వామి నాథన్ కమిటీ సిఫార సులను ఎందుకు అమలు చేయలేదో ప్రభుత్వాలు సమాధానం చెప్పాలన్నారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం ఏమైందో చెప్పాలని ప్రశ్నించారు. రైతుల మోటార్లకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసే ప్రక్రియను ఆపాలని, ప్రతి సంవత్సరం అతివృష్టి అనావృష్టితో పంటలు దెబ్బతిని రైతులు కు దేలవుతున్నారని వారి కి విత్తనాలు 90 శాతం సబ్సిడీతో అందించాలన్నారు. కేరళ ప్రభు త్వ తరహాలో రైతు రుణ ఉపశమన చట్టాన్ని తీసుకురా వాలన్నారు. మహా సభలో రైతు సమ స్యలపై నాయకులు తీసుకున్న నిర్ణయాల కట్టుబడి రైతుల బాగు కోసం సమరశీల పోరాటాలకు మండల కమిటీ సన్నద్ధంగా ఉన్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు చౌడప్ప యాదవ మండల అధ్యక్షుడు ఇక్బాల్, కార్యదర్శి కరీములతో పాటు పార్టీ శ్రేణులు రైతులు పాల్గొన్నారు

# శ్రీ సరస్వతి విద్యా మందిరంలో సెమీ క్రిస్మస్ వేడుకలు



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ లో శ్రీ సరస్వతి విద్యా మందిరం నందు శనివారం కరస్పాం డెంట్ నరేష్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు క్రిస్మస్ యొక్క ప్రాము ఖ్యతను తెలియజేస్తూ వివిధ వేషాధారణలతో అలరించారు. శాంతా క్లాస్ అందరికీ ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ నరేష్ మాట్లాడుతూ అన్ని మతాలు సమానమే అని అందురు సుఖ సంతోషాలతో ఉండా లన్నారు. అనంతరం విద్యార్థులకు ఏసుక్రీస్తు గురించి వివరించా రు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యా యలు పాల్గొన్నారు.

# శ్రీ విజ్ఞాన్ సీబీఎస్ ఈ స్కూల్లో సెమీ క్రిస్మస్ సంబరాలు

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:** మండల కేంద్రములోని స్థానిక వడ్డివారిపల్లి సమీపంలో వున్న శ్రీ విజ్ఞాన్ సీబీఎస్ ఈ పాఠశాలలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకల సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా చిన్నారి విద్యార్థులు ప్రదర్శిం చిన క్రిస్మస్ తాత, కంఠస్త వ్యాఖ్యలు, అభినయ నృత్యాలు, శాంతా క్లాస్ ప్రదర్శన అందర్నీ విశేషంగా ఆకర్షించాయి. కరస్పాండెంట్ మస్థాన్ వలీ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా అందరూ జరు పుకునే క్రిస్మస్ వేడు కల్లో దేవుని ఆశీస్సులు పొందాలని ఆకాం క్షించారు. క్రీస్తు సూచించిన శాంతి, కరుణ, ప్రేమ మార్గాలను అనుసరించడం ద్వారా ఉన్నతంగా జీవించగలం అన్నారు. ఏసు క్రీస్తు చూపిన మార్గం అనుసరణీయమని ప్రిన్సిపాల్ రంగారెడ్డి అన్నారు. మందస్తుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పరస్పరం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్య క్రమాలు, గీతాలాపనలతో ఎంతో అలరించాయి. అంతకు ముందు జాతీయ గణిత దినోత్సవ వేడుకలను నిర్వహించారు. భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్క రించుకుని 137వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దివంగత శ్రీనివాస రామానుజన్ చిత్ర పటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గణితంలో శ్రీనివాస రామానుజన్ చేసిన సేవలను కొనియాడారు. యేటా డిసెంబర్ 22న శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆనవాయితీగా గణిత దినోత్సవ వేడుకలను జరుపు కుంటు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రంగారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఫర్యాజ్, ఉపాధ్యాయులు, చిన్నారి పిల్లలు పాల్గొన్నారు.



# గ్రామాభివృద్ధి కోసమే గ్రామోత్సవం

అనంతపురం, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో ఉన్నటువంటి అయ్యప్ప స్వామి మాల ధరించిన వారందరూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా గురుస్వాములు సోమనాథ్ రెడ్డి ప్రసాద్ కటింగ్ రాజా మరియు భక్తాదుల ఆధ్వర్యంలో గ్రామోత్సవం అంగరంగ వైభవంగా జరిపారు. అనంతరం గురు స్వాములు మాట్లాడుతూ ఈ గ్రామోత్సవం జరపడం వలన దేవాలయం నుండి పూల తీస్తూ ఊరేగింపుగా వెళ్లి స్వామియే శరణమయ్యప్ప స్వామియే శరణమయ్యప్ప అంటూ భక్తి బృందంతో ప్రజలను చేసుకుంటూ ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించడం వలన గ్రామంలో ఎలాంటి దోషాలు ఉన్న ఈ గ్రామోత్సవం ద్వారా గ్రామ అభివృద్ధి జరగడమే గాక అన్ని విధాల గ్రామంలోప్రశాంతత మహిమ





వీటితోపాటు అనంతరం అనంతపురం జిల్లాలో ఎక్కడా లేకుండా పామిడి పట్టణంలో అగ్నిగుండం ఏర్పాటు చేసి మాల ధరించిన అయ్యప్ప స్వామి భక్తాదులు అగ్నిగుండంలో పోవుట అందరికీ చాలా సంతోషంగా ఉంటుంది ఎందుకంటే ఏ గ్రామంలో లేకుండా ఈ గ్రామంలోని చేస్తున్నారంటే మహిమగల ఈ హరిహరపుత్ర దేవాలయం అందరికీ లో ఉన్నటువంటి విగ్రహం కొలిచిన వారికి కొండంత దేవుడుగా పిలవబడుతూ వస్తున్నదని స్వామి వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వాములు సుబ్బు, రవి, వారా రమణ, సుధాకర్, ఉప్పర రామాంజనేయులు, పోతులూరి ఆచారి, కృష్ణ సుంకిరెడ్డి, వెంకట్ నారాయణ, స్వామి, సతీష్, గోవిందు, బి మోహన్, శబరిష్, సుంకిరెడ్డి, వీరన్న బెస్త సుధాకర్, డి రామాంజనేయులు, అయ్యప్ప స్వామి భక్తాదులు, మాల ధరించిన స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీపీ పురుషోత్తంరెడ్డి జన్మదిన వేడుకలు



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : మండల నందు వైయస్సార్సీపి పార్టీ కార్యాలయం చినమత్తూరు ఎంపీపీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ దీపిక వేణు రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఎంపీపీ పురుషోత్తం రెడ్డికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వైఎస్ఆర్ సీపీ నాయకులు కోడూరు సింగల్ విండో ప్రెసిడెంట్ హనుమంత రెడ్డి, ప్రెసిడెంట్ దివాకర్ రెడ్డి, ఎంపీటీసీలు ఎంపీటీసీ శాఖీరు, హరీష్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రిలే దీక్షలు చేపట్టిన అంగన్వాడి కార్యకర్తలు

తనకల్లు, మేజర్ న్యూస్ : అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలో భాగంగా 12వ రోజు శనివారం స్థానిక తహ సిల్దార్ కార్యాలయం ముందు అంగన్వా డిల తో పాటు సిఐటియు నాయకులు రిలే నిరా హార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్ వాడి వాళ్లకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలని, తక్షణమే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారము గ్రాడ్యుటిని అమలు చేయాలని, మినీ సెంటర్ను తక్షణ మెయిన్ సెంటర్గా మార్చాలని, మినీ వర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ కి 5 లక్షలకు పెంచాలని ఆఖరి వేత నంలో 50% పెన్షన్ ఇవ్వాలని హెల్పర్లకు ప్రమోషన్లు కల్పించాలని, సర్వీసులో ఉండి చనిపోయిన అంగన్వాడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి, ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో సిఐటియు నాయకులు శివన్న, వేమన్న, అంగన్ వాడి యూనియన్ నాయ కులు భాగ్యమ్మ, నాగలక్ష్మిలతో పాటు మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు, సహా యకులు పాల్గొన్నారు.



# ఏపీటీఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఏపీటీఎఫ్ ఆత్మకూరు మండల నూతన కమిటి ఎన్నిక సమావేశం శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్ హాజరై నూతన కమిటిని ఎన్నుకున్నారు. ఏపీటీఎఫ్ మండల గౌరవాధ్యక్షులుగా ఏ. నరహరి, మండల ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసులు,జిల్లా కౌన్సిలర్లుగా కె. మదన్మోహన్, ఉపాధ్యక్షులుగా జి.గురురాజ్, ఎం. లక్ష్మినారాయణ, ఎం. మహేందరప్రెడ్డి, ఎం.పద్మావతి, ఉపాధ్యక్షులుగా ఎం.శ్రీనివాస్బాబు, సి.మోరిరెడ్డి, జి.ప్రమీల, ఎం.వెంకటేష్నాయక్, కె.భాస్కర్, కార్యదర్శులుగా కె.రామలింగయ్య, పి.ప్రభాకర్, వి.నారాయణస్వామి, కె. నాగజ్యోతి, డి.శిరీష, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఎం. రామ్మోహన్, యు. మల్లేశ్వరరెడ్డి, కె.నారాయణప్ప, జి.విజయ, కెవి పద్మజ, టి.శోభారాణి, అడిట్ కన్వీనర్గా డి.శ్రీనాసులు, అడిట్ సభ్యులు బి.పద్మనాభ,ఎస్. హాసీనాబానులను ఎన్నుకున్నారు.

# అంగన్వాడి కార్యకర్తల మౌన ప్రదర్శన..

కదిరి టౌన్, మేజర్ న్యూస్: అంగన్వాడీల సమ స్యలు పరిష్కరిం చాలని కోరుతూ చేప ట్టిన సమ్మె 12వ రోజు చేరుకుంది. శనివారం ఆర్ అండ్ బి నుండి నోటికి నల్ల రిబ్బన్ కట్టు కొని కాలేజ్ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్ మీదుగా మున్సిపల్ కార్యాలయంకు చేరుకొని అక్కడ మౌన ప్రదర్శన చేప ట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేత నం 26 వేల రూపా యలు ఇవ్వాలని, మినీ సెంటర్ లను మెయిన్ సెంట ర్లుగా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగ న్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియ న్ నాయకురాళ్లు చం ద్రకళ, సుశీల, రామ లక్ష్మమ్మ, శారదా, ప్రమీల, లక్ష్మీదేవి సిఐటియు నాయ కులు నరసింహులు, బాబ్జాన్, రామ్మోహన్ ,విజయ్ పాల్గొన్నారు.



# నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

ఓబుళదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల నందు డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ కు సంబంధించిన 2024 సంవత్సరానికి సంబంధించిన డైరీ,క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్ ను జిల్లా విద్యాశాఖాధికారి మీనాక్షి, మండల విద్యాశాఖాధికారులు సురేష్ బాబు,రమణ, ప్రధానోపాధ్యాయులు శోభారాణి, జిల్లా అధ్యక్షులు గౌస్ లాజమ్ చేతుల మీదుగా ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు యన్.సి. నరసింహులు, సోమ శేఖర్ నాయక్, జిల్లా కౌన్సిల్ సభ్యులు తలుపుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## తిరుమలకు పాదయాత్ర భక్త బృందానికి ఆర్థిక సాయం అందజేత

పరిగి, మేజర్ న్యూస్ : పరిగి మండలం నుంచి తిరుమలకు పాదయాత్ర చేస్తున్న భక్త బృందానికి దివ్య ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరిగి వేణుగోపాలరావు చేయూతనందించారు. మండల కేంద్రం పరిగి మరియు ఊటుకూరులో తిరుమలకు పాదయాత్ర కై బయలుదేరిన రెండు భక్త బృందాలకు తన వంతుగా రూ.12వేలు అందించారు. ఈ సందర్భంగా పరిగి వేణుగోపాలరావు చేసిన సహాయ సహకారానికి తిరుమల పాదయాత్ర భక్త బృందాలు కృతజ్ఞతలు తెలిపారు.

## పారిశుధ్యంపై మండల అధికారులపై ఆగ్రహించిన ఎంపిటిసి



డి హీరేహాల్, మేజర్ న్యూస్ : డి హీరేహాల్ మండలం పరిధిలోని సోమలాపురం గ్రామంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారైందని తెదేపా సీనియర్ నాయకుడు చెర్లోపల్లి తెదేపా ఎంపీటీసీ సభ్యుడు మొండి మల్లికార్జున ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఆరు నెలలుగా మండల అభివృద్ధి అధికారి భాస్కర్ బాబు దృష్టికి తీసుకెళ్లిన మురుగుపై స్పందన కరువైందని పలు మార్లు మండల సర్వసభ్య సమావేశంలో అధికారులు దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోక పోవడంపై ఆయన మండిపడ్డారు. ఇలా మండలంలోని సోమలాపురం గ్రామంలోని జనత కాలనీ, అంబేద్కర్ కాలనీ ముందుకు కదలకుండా మురుగు ఉండడంపై స్థానికులు మండిపడుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరు వచ్చినట్లు వివరించడం దుర్మార్గపు చర్య అని ఆయన అభివర్ణించారు. మురుగుపై బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లడం లేదని ఆయన దుయ్యబట్టారు. అధికారులు స్పందించి మురుగును తొలగించి వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. సోమలాపురం గ్రామ ప్రజల తరఫున మురుగుపై పనులు చేయిద్దామన్న అధికార పార్టీ నాయకులు వద్దనుకుంటున్నారని దీంతో ఆయన ఏం చేయలేని పరిస్థితి నెలకొనిందని ఆయన వివరించారు. అధికారులే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

## ఎమ్మెల్యే టికెట్ రాదనే పరిటాల కుటుంబంపై ఆరోపణలు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాప్తాడు ఎమ్మెల్యే రాదనే ప్రస్తుత ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పరిటాల కుటుంబంపై మతిలేని ఆరోపణలు చేస్తున్నాడని టిడిపి ఆత్మకూరు మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఆయన రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు వడ్డే నాగేంద్ర,మదిగుబ్బ లక్ష్మీనారాయణతో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచినప్పటికి ఇప్పటి వరకు నాలుగున్నర సంవత్సరాలు నియోజకవర్గంలో మీరు, మీ సోదరులు అవినీతి అక్రమాలపై పోరాటం చేస్తూ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేసిన ఘనత పరిటాల కుటుంబానిదన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రకాష్‌రెడ్డికే రాప్తాడు ఎమ్మెల్యే టికెట్ రావాలని, 30వేలకు పైగా ఓట్లతో నిన్ను ఓడించాలని పరిటాల అభిమానులు కుంటున్నారని తెలిపారు. అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత ఎమ్మెల్యేకు లేదని, 2014- 19 వరకు మంత్రిగా పరిటాల సునీత నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని, బహిరంగ చర్చకు సిద్దమా సవాల్ విసిరారు.

# కురుబలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన పార్టీనే బలపరుస్తాం



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** నగరంలోని భక్త కనకదాస కళ్యాణమంటపంలో నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కురువ సంఘం కార్యవర్గము ప్రమాణ స్వీకారోత్సవం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కురువ సంఘం అధ్యక్షులుబోరంపల్లి ఆంజనేయులు అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ దాదాపు 123 మందితో ప్రమాణ స్వీకారం జరిగింది ఈ కార్యక్రమంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన దాదాపు 6 మంది కురుబ ఆణిముత్యాలు ఎస్ఐలుగా సెలెక్ట్ అయిన వారిని రాష్ట్ర కురువ సంఘం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో ఎన్నికల కమిటీ చైర్మన్ నేమలివరం ఈశ్వరయ్య అందరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర సిపిఐ కార్యవర్గ సభ్యులు దేవర గుడి జగదీష్, రాష్ట్ర కురువ సంఘం అధ్యక్షులు బోరంపల్లి ఆంజనేయులు, రాష్ట్ర కురువ సంఘం మహిళా అధ్యక్షురాలు బుల్లె శివ బాల , రాష్ట్ర కురువ యువజన సంఘం అధ్యక్షులు బుల్లె లింగప్రసాద్ , రాష్ట్ర కురువ సంఘం గౌరవ అధ్యక్షులు వీకోట నాగభూషణం ,వర్కింగ్ ప్రెసిడెంట్లు కర్నూలు అడ్వకేట్ మురళి మదనపల్లి రెడ్డి ప్రసాద్,రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ మేకలపల్లి కృష్ణమూర్తి ,ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు ,కోశాధికారి హరినాథ్ ,సత్యసాయి జిల్లా కురవ సంఘం అధ్యక్షులు మల్లికార్జున, అన్నమయ్య జిల్లా కురువ సంఘం అధ్యక్షులు అడ్వకేట్ ఈశ్వరయ్య,చిత్తూరు జిల్లా గురువు సంఘం అధ్యక్షులు హేమంత్ , తిరుపతి జిల్లా నుంచి నారాయణ బాబు, రాజేశ్వరి, గౌరవాధ్యక్షులు యువజన సంఘం ఎండి నాగభూషణ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యువజన సంఘం మహేష్ రెడ్డి శేఖర్, ఎస్కే మల్లికార్జున, బోలె రామ్మోహన్ ఎ పాల్గొన్నారు. రాష్ట్ర కురువ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎస్సైగా సెలెక్ట్ అయిన బండి హరీష్ , బుల్లె చందన ప్రియ, శ్రీవాణి, జ్యోతి, హరిత మధుసూదన్ వీరి అందరినీ రాష్ట్ర కురువ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వీడాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**
సమగ్ర శిక్ష పరిధిలో ఉన్న ఉద్యోగులు తమ డిమాండ్ల సాధన కోసం చేస్తున్న సమ్మెకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ అనంతపురం లో శనివారం సంపూర్ణ మద్దతు తెలియచేసారు. ఆయన మాట్లాడుతూ విద్యాశాఖలో ప్రభుత్వ ఉత్తర్వులు సక్రమంగా అమలు కావడం కోసం క్షేత్ర స్థాయిలో సమగ్ర శిక్ష ఉద్యోగులు బాధ్యత గా పనిచేస్తున్నా కూడా వారి సమస్యలు పరిష్కరించడం లో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తోందని విమర్శించారు. ప్రజా సంకల్ప యాత్ర సందర్బంగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల మేరకు సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె చేస్తున్నారని అన్నారు.సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని,కాంట్రాక్టు , అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలని, సుప్రీం కోర్టు తీర్పు కు లోబడి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పని భారం తగ్గించాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, జాబ్ చార్ట్ ను ఖచ్చితంగా అమలు చేయాలని, జీతాలకు సంబంధించి సంవత్సరం బడ్జెట్ ను ఒకేసారి విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## అనస్థీషియా డాక్టరుగా రఘునాథ్ బాధ్యతలు



మడకశిర మేజర్ న్యూస్ : దశాబ్ద కాలం పాటుగా ఖాళీగా ఉంటు వస్తున్న అనస్థీషియా డాక్టర్ పోస్టు ఎట్టకేలకు ప్రభుత్వం మంజూరు చేసింది . ఈ నేపథ్యంలోనే తిరుపతిలో ఎంబిబిఎస్ డిగ్రీ ని పొంది తదనంతరం వారణాసిలో అనస్థీషియా ఎమ్డి పట్టా పొందిన హిందూ పురం వాసి మండ్లీ రఘునాథ్ ప్రభుత్వం నిర్వహించిన డాక్టరు పోస్టు ల భర్తీ ఎంపిక ప్రక్రియలో ఎంపికైయ్యారు. ఇందులో భాగంగానే శనివారం తొలిసారిగా మడకశిర ప్రభుత్వ కమ్యూనిటీ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి లో అనస్థీషియా డాక్టరుగా తొలిసారిగా బాధ్యతలు ఆయన చేపట్టారు.